# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం 05 మే 2025

DIGITAL EDITION

# ఉత్తర తెలంగాణలో భూ ప్రకంపనలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ జిల్లాలోని కరీంనగర్లో భూమి కంపించింది. క్షణం పాటు భూమి కంపించడంతో ప్రజలంతా వణికిపోయారు. బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో అర్థం కాక అంతా కేకలు పెట్టారు.ఇళ్ల నుంచి బయటకు గట్టిగట్టిగా అరుస్తూ బయటకు వచ్చేశారు. భూమి కంపించడంతో ఇంట్లో వస్తువులు కూడా కిందపడిపోయాయి. కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల, సుల్తానాబాద్ ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. కరీంనగర్ జిల్లాతోపాటు నిర్మల్,మంచిర్యాల, జగిత్యాల జిల్లాలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి.జగిత్యాల జిల్లాలో కూడా భూకంపనలు వచ్చాయి. మెట్పల్లి, కోరుట్ల పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. జగిత్యాల జిల్లా మెట్పల్లి, కోరుట్ల మండలాల్లో స్వల్ప భూకంపనలు సంభవించాయి. సుమారు 10 సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. భూమి ఊగినట్లు అనిపించడంతో చాలా మంది భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోడ్లు, జాతీయ రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తోందని అన్నారు. రోడ్ల అభివృద్ధి, మౌళిక సదుపాయాల విస్తరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అలాగే రాబోయే మూడు, నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ.2 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు గడ్కరీ ప్రకటించారు. తెలంగాణలో సోమవారం పర్యటించిన ఆయన పలు జాతీయ రహదారులు, రోడ్లు, అండర్ పాస్‌లు తదితర పనులకు ఆయన ప్రారంభోత్సవం, భూమి పూజ చేశారు.తెలంగాణలో చేపట్టబోయే ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు సంపూర్ణంగా మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇది ట్రైలర్ మాత్రమే పిక్చర్ ఇంకా మిగిలి ఉందని వ్యాఖ్యానించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో రూ. 3,900 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే సంగారెడ్డి, రంగారెడ్డిని కలుపుతూ జాతీయ రహదారిపై పటాన్ చెరు నియోజకవర్గంలోని అశోక్ నగర్ వద్ద రూ.172 కోట్ల వ్యయంతో చేపట్టిన ఒకటిన్నర కిలో మీటర్ల పొడవైన ఆరు లైన్ల బిహెచ్‌ఈఎల్ ఫ్లై ఓవర్‌ను ఆయన జాతికి అంకితం చేశారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో సంగారెడ్డిలోని పలు ప్రాంతాల నుండి పటాన్ చెరు ద్వారా బీరంగుడ మీదుగా లింగంపల్లి ఫ్లైఓవర్ ఎక్కి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా హైదరాబాద్ చేరుకునేందుకు మార్గం సుమగమైంది.





## వాళ్లు తప్పు చేశారని చెబితే నా మీద కేసు పెడతారా?'

ప్రజా గొంతుక డెస్క్ తనపై కేసు నమోదు కావటంపై ప్రపంచ యాత్రికుడు, ప్రముఖ యూట్యూబర్ అన్వేష్ స్పందించారు. తాను రెండు నెలలుగా బెట్టింగ్ యాప్ ల నిర్మూలన కోసం సామాజిక బాధ్యతతో అవగాహన కల్పిస్తున్నానని, తనపై కేసు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నోఏళ్లుగా మెట్రో రైలులో బెట్టింగ్ యాప్ యాడ్స్ వేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా నాపై కేసు నమోదు చేయడం ఏమిటని అన్నారు. బెట్టింగ్ యాప్స్ ద్వారా బలైన కుటుంబాలకు 2లక్షల ఆర్థిక సాయం చేస్తున్నానని ఇప్పటి వరకు ఐదు కుటుంబాలకు అందించానని అన్వేష్ తెలిపారు.

# ఎవరిపై మీ సమరం?: సీఎం రేవంత్



ప్రజా గొంతుక డెస్క్ ఎవరి మీద సమరం చేస్తారు? ఎవరిని నిందించదల్చుకున్నరు? ఎవరిని కొట్టదల్చుకున్నరు? ఉద్యోగా లిచ్చి జీతాలు ఇస్తున్న ప్రజలపైనా మీ యుద్ధం? ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారికి కష్టాలు వస్తే ఆదుకోవాల్సిన వాళ్లు.. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు సమరం ప్రకటిస్తున్నారు. ఆ సంఘాల నాయకులను అడుగుతున్నా. ప్రజలకు మంచి చేసేందుకే ఇక్కడ ఉన్నాం. సమరం చేయడానికి లేము.ప్రజలపై యుద్ధం చేసిన వాళ్లెవరూ బాగుపడలేదు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగ సంఘాల నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన 'తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ జీ అవార్డులు' కార్యక్రమానికి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 22 మంది పోలీస్ సిబ్బంది, అధికారులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు.నన్ను కోసినా రూపాయి రాదు..'ప్రభుత్వం అంటే నేను ఒక్కడినే కాదు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు అంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. రాజకీయ పార్టీల చేతుల్లో పావులుగా మారవద్దని ఉద్యోగులకు నేను విజ్ఞప్తి చేస్తున్నా. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని.. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని.. ప్రభుత్వం సాఫీగా నడవొద్దని కొన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఉంటది.

# ఇండియా, పాక్ వార్...

## ఐక్యరాజ్యసమితి సంచలన ప్రకటన!

ప్రజా గొంతుక డెస్క్ భారత్ పాక్ ఉద్రిక్తతలపై ఐక్యరాజ్యసమితి కీలక ప్రకటన చేసింది. ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరడం బాధాకరమని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ వెల్లడించారు.రెండు దేశాలు సంయమనం పాటించాలని ఆయన కోరారు. పహల్గామ్ దాడి తర్వాత భావోద్వేగాలను తాము అర్థం చేసుకోగలమని, పొరపాట్లు చేయొద్దని..దీనికి సైనిక చర్య పరిష్కారం కాదని తెలిపారు. ఉద్రిక్తతలు నివారించే ఏ చర్యకైనా తాము సహకరిస్తామని చెప్పుకొచ్చారు. పహల్గామ్ దాడిని తాను మరోసారి తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పిన ఆయన బాధితుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. నిందితులను చట్టం ముందు నిలబెట్టాలని అన్నారు.



# ఎసిబి చిక్కిన ఎమ్మెల్యే




ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీలో ప్రశ్నలు అడగకుండా ఉండటానికి లంచం తీసుకున్న కేసులో రాజస్థాన్ ఎమ్మెల్యే అరెస్టయ్యారు. బాగిడోరాకు చెందిన భారత్ ఆదివాసీ పార్టీ ఎమ్మెల్యే జైకృష్ణ పటేల్ అసెంబ్లీలో మైనింగ్ సంబంధించి మూడు ప్రశ్నలు అడిగేందుకు సిద్ధమయ్యారు. అయితే వాటిని తొలగించేందుకు సంబంధిత మైనింగ్ కంపెనీ ఎమ్మెల్యేను సంప్రదించింది. దీనికిగాను జైకృష్ణ రూ.10 కోట్లు డిమాండ్ చేశారు. అయితే అది రూ.2.5 కోట్లకు ఒప్పందం కుదిరింది. ఈ నేపథ్యంలో తొలుత సంబంధిత కంపెనీ అతనికి రూ.లక్ష అందించింది. రెండో విడుతలో భాగంగా రూ.20 లక్షలు ఇవ్వాల్సి ఉండగా.. బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో అధికారులు ఎమ్మెల్యేకు ఉచ్చు బిగించారు.ఈ క్రమంలో డబ్బు ఇచ్చేందుకు జైపూర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని సంబంధిత వ్యక్తులకు ఎమ్మెల్యే జైకృష్ణ సూచించారు. దీంతో వారు ఆయన క్వార్టర్స్‌లో రూ.20 లక్షలు అందించారు. ఆ మొత్తాన్ని స్వయంగా లెక్కించిన తర్వాత ఆయన తన సహాయకుడితో పంపించారు. ఇంతలో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఎమ్మెల్యేను అరెస్టు చేశారు.

## హైదరాబాద్‌లో కొత్త ఐటీ పార్క్

ప్రజా గొంతుక డెస్క్ ఐటీ కారిడార్‌లో కొత్తగా ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.కంచ గచ్చిబౌలి భూములకు రెండు కిలోమీటర్ల దూరంలో.. అమెరికన్ కాన్సులేట్‌కు సమీపంలో నిర్మించాలని ఉన్నతాధికారులు కొద్దినెలల క్రితం నిర్ణయించారు.

# జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



శీర్షిక:ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..! నిజాన్ని నిర్భయంగా వ్రాసిఅవినీతి అక్రమార్కుల బండారం బయట పెట్టి...హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!ప్రమాదం అని తెలిసినా భయపడకుండాసమాజాన్ని దోచుకునే క్యాపిటలిస్టుల బండారాన్నిబయట పెట్టి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!అవని లో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యా లను,అకృత్యా లను, ఎండగట్టి, బయటపెట్టి జర్నలిజంవిలువను ఉన్నత శిఖరానికి తీసుకొని వచ్చిహాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!ఆకలి దప్పు లకు ఓర్చు కొని పగలనక రాత్రనక కష్టపడి పత్రికా వ్యవస్థను ఉన్నతస్థాయి లోకి తీసుకోని వచ్చి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!మానవాళి మనుగడ సాఫీగా సాగడం కోసం ప్రతి ఒక్కరిలో అంతర్గత ఆత్మ శక్తిని మేల్కొలుపుతూహాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి). మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్. కు మెమోరండం అందజేసిన జేఏసీ..

భువనగిరి మే 5 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి.జిల్లా కలెక్టర్ కు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సోమవారం మెమోరన్ ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, ఉద్యమకారుల కుటుంబానికి బస్ సౌకర్యం, వారికి నెలకు 25 వేల రూపాయల పింఛను ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ , భువనగిరి మండలం అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్, అంతటి రవి.మంటి లింగయ్య, సంగిచెట్టి జనార్ధన్, గడ్డం మీది పరశురాం, గంధ మల్ల శ్రీనివాస్, చేర్యాల సుగుణమ్మ గంధ మల్ల గోపాల్, పబ్బు స్వామి. కానుకుంట్ల పుష్ప. ఏ స్వామి.తదితరులు పాల్గొన్నారు



# క్షయవ్యాధితో అప్రమత్తంగా ఉండాలి

కుటుంబంలో ఒకరికి వ్యాధి సోకిన ప్రభావం ఇతర కుటుంబ సభ్యులపై పడే అవకాశం.
డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి గ్రస్తుల కుటుంబ సభ్యులకు సివైటిబి ఇంజక్షన్ క్షయ వ్యాధి అత్యంత ప్రమాదకరమైన అంటూ,ఈ వ్యాధి కుటుంబంలో ఒకరికి సోకిన ప్రభావం ఇతర కుటుంబ సభ్యులపై కూడా పడే అవకాశం ఉన్నదని సూచించారు.ముఖ్యంగా ఈ నేపథ్యంలో క్షయవ్యాధి గ్రస్తుల కుటుంబ సభ్యులు కచ్చితంగా క్షయపరీక్ష చేయించుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ పరీక్ష మరియు సివై టీబి ఇంజక్షన్ ఉచితంగా అందుబాటులో లభించునని తెలిపారు.సోమవారం పదిమందికి ఈ ఇంజక్షన్ ఇవ్వబడునని డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీబి హెల్త్ విజిటర్ రాజు నాయక్,స్టాఫ్ నర్స్ ఫాతిమా,వైద్య సిబ్బంది ఉన్నారు.

# బచావో కర్రెగుట్టలు'ఆపరేషన్ ఫెయిల్ అయిందా?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బచావో కర్రెగుట్టలు'ఆపరేషన్ ఫెయిల్ అయిందా? 24 వేల మందితో కూడిన భద్రతా బలగాలు మావోయిస్టుల జాడను గుర్తించలేకపోయాయా? 3 వేల మంది నక్సల్స్ సులభంగా తప్పించుకున్నారా? అసలేంజరిగింది.యుద్ధ వ్యూహాలు లేక్క చేయలేదా?ఈ మేరకు ఛత్తీష్ గఢ్, ఒడిశా,దండకారణ్యం అడవుల నుంచి మావోయిస్టులు కర్రెగుట్టకు వచ్చారనే సమాచారంతో కేంద్ర, తెలంగాణ, చత్తీష్ గఢ్ రాష్ట్రాల భద్రతాబలగాలు ఆపరేషన్ చేప్టటాయి.బచావో కర్రెగుట్టలు' పేరిట కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఆరుగు పి.ఎల్.జె.ఏ సభ్యులను ఎన్‌కౌంటర్ చేశామని, మరికొన్ని రోజుల్లో మిగతా మావోయిస్టులను అంతం చేస్తామని పోలీసు బలగాలు, కేంద్ర ప్రభుత్వం ధీమా వ్యక్తం చేశాయి.కానీ మావోయిస్టుల పన్నాగాలను గుర్తించడంలో బలగాలు ఫెయిల్ అయినట్లు అర్థమవుతోంది. దాదాపు 3వేల మంది నక్సల్స్ ఉన్నారని, డ్రోన్ ఆధారంగా గుర్తించినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి.కానీ ఇప్పుడు వారిజాడ కానరావట్లేదని తెలుస్తోంది. క్లిష్టమైన గుట్టల్లో యుద్ధ వ్యూహాలను లెక్కచేయకుండా మందుకెళ్లిన కేంద్ర బలగాలు ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోయారనే వాదనలు పోలీసు వర్గాల్లోనే వినిపిస్తున్నాయి.మొత్తం 288 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన కర్రెగుట్టలు తెలంగాణలో 90 కిలోమీటర్ల వ్యాపించివున్నాయి. మహారాష్ట్ర ఇంద్రావతి నది వైపు, ఛత్తీస్‌గఢ్ లోనూ కొంతప్రాంతం విస్తరించాయి. అయితే ఈ గుట్టలపై కేంద్ర బలగాలకు పెద్దగా పట్టులేదు. తెలంగాణ పోలీసులు గతంలో ఆపరేషన్లు నిర్వహించినా ఈసారి అనుకున్న ఫలితం దక్కలేదు. అయితే ఇంద్రావతి ప్రాంతం గురించి మాత్రం మహారాష్ట్ర పోలీసులకు బాగా తెలుసు.కానీ వారితో సంబంధం లేకుండా ఛత్తీస్‌గఢ్ పోలీసులు,కేంద్ర బలగాల ఈ ఆపరేషన్ లోపాల్గొంటున్నాయి.మరోవైపు 'ఆపరేషన్ కగార్'లో తమకే క్రెడిట్ దక్కాలనికేంద్రబలగాలు.ఆరాటపడుతున్నాయని మాజీ పోలీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఆపరేషన్ లో మొదట 6 వేలు ఆ తర్వాత విడతల వారీగా 24 వేల మంది పోలీసులు ఎంటర్ అయ్యారు. కానీ కర్రెగుట్టలపై అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలం కావడతో అక్కడి ప్రతికూల వాతావరణంలో నిలదొక్కుకోలేక పోతున్నారు.అయితే ఈ ఆపరేషన్‌లో తెలంగాణ, మహారాష్ట్ర పోలీసుల సహకారం తీసుకుని ఉంటే ఆపరేషన్ సక్సెస్ అయ్యే అవకాశం ఉండేదని అభిప్రాయాలు.వ్యక్తమవుతున్నాయి.డ్రోన్లు, హెలికాప్టర్లు, థర్మల్ ఇమేజ్, ఇతరత్రా టెక్నాలజీని కేంద్ర బలగాలు వినియోగిస్తున్నాయి. కానీ మధ్యాహ్నం ఎండ, సాయంత్రం 4 దాటితే చిమ్మచీకటి.15 మంది జవాన్లు వడదెబ్బ బారినపడగా వంద మందికి పైగా డీ-హైడ్రేషన్‌కు గురయ్యారు. దీంతో కేంద్రబలగాలకు కూంబింగ్ పెద్ద తలనొప్పిగా మారింది. కే9, కే3 డాగ్‌స్క్వాడ్స్ సహాయంతో మావోయిస్టుల భూగర్భ బంకర్లను గుర్తించారు. బాంబులను స్వాధీనం చేసుకున్నాయి. అయినప్పటికీ నక్సల్స్ ఎలా తప్పించుకున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. ముందుగా గుట్టల చుట్టూ ఉచ్చువేసి ఆ తర్వాత వారిని బయటకు రప్పించాలి. కానీ కర్రెగుట్టలో ఈ వ్యూహం అమలుకాకపోవడంతో ఆపరేషన్ ఫెయిల్ అయినట్లు తెలుస్తోంది. నీలం కొండ, దోబే కొండలు, ఆలుబాకల్లో 3 బేస్ క్యాంపులను ఏర్పాటు చేశారు.కానీ ఇంకా 30కి పైగా గుట్టలను పరిశీలించాల్సివుంది.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర ఎన్జీవోస్ కాలనీ తెలంగాణ ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ మాజీ ఇంచార్జ్ గడ్డం భద్రయ్య మాధవి రాణి పెళ్లిరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు గడ్డం భద్రయ్య మాధవి రాణి కి పెళ్లిరోజు శుభాకాంక్షలు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుతున్నారు.మధిర రెస్క్యూ టీం..ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి.





# ఘనంగా శ్రీశేష దాసుల రథోత్సవం

ప్రజా గొంతుక (మల్దకల్)

ఆదిశిల క్షేత్రం మల్దకల్ లో కొలువైన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం మధ్యారాదన సందర్భంగా అవమాన హెూమం నిర్వహించారు. శ్రీ శేషదాసుల ఉత్సవ విగ్రహం తో రథోత్సవాన్ని వందలాది భక్తుల మధ్య నిర్వహించారు. దేవాలయం నుండి శేషదాసుల కట్ట వరకు నిర్వహించి అనంతరం వేద పండితులు మంత్రాలయం రాఘవేంద్ర చారి, పవమానాచారి, బెంగళూరు గురు ప్రసాద్ చారి, హైదరాబాద్ జయ రామాచారి, శశాంకదాస్ లు పురాణ ప్రవచనాలు వినిపించారు. అనంతరం వెంకోబరావు కుమారుడు వరదెంద్ర సంగీత కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు శేషగిరిరావు, దీరేంద్ర దాస్, రాఘవేంద్ర దాస్, విష్ణు ,శశాంక, ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, భీమసేన చారి, చాగాపురం ప్రదీప్, మోహన్ రావు,రమేష్, గిరి రావు, మధుసూదన్ రావు, బాబురావు, మనోహర్ రావు, సీతారామరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు కేటీ దొడ్డి ఎంఈఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.



# ప్రజావాణికి 53 ఫిర్యాదులు

జోగులాంబ గద్వాల ప్రజా ప్రతినిధి/ప్రజా గొంతుక

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన తాళ్లూరి డేవిడ్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్ బోనకల్ నూతన ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన పొదిలి వెంకన్న ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శు భాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ ఈ కార్యక్రమంలో బోనకల్ మండల నాయకులు సజ్జనపు శ్రీను స్టూడెంట్ వింగ్ నాయకులు గంధం ఆనంద్ పేరబత్తిని అనిల్ కుమార్ తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.



# మే 16 వరకు బోనకల్ మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి..... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



2 బృందాలతో 22 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి.ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు క్రింద జిల్లాలోని బోనకల్ మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 16 వరకు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2 బృందాలను ఏర్పాటు చేసి 22 గ్రామ పంచాయతీలలో ఒక రోజు చొప్పున ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెవెన్యూ సదస్సు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందని అన్నారు.బోనకల్ తహసిల్దార్ ఏ. పున్నం చందర్ ఆధ్వర్యంలోని టీం -1 మే 5న గార్లపాడు లో రెవెన్యూ సదస్సు నిర్వహించగా మే 6న తూటికుంట్ల మే 7న రామాపురం మే 8న బోనకల్ మే 9న చొప్పకట్లపాలెం మే 10న చిరునోముల మే 11న ఎల్ గోవిందాపురం మే 12న లక్ష్మీపురం మే 13న రవినూతల మే 14న ముష్టికుంట్ల మే 15న ఆళ్లపాడు మే 16న గోవిందాపురం ఏ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.మధిర తహసిల్దార్ ఆర్ రాంబాబు ఆధ్వర్యంలో టీం-2 మే 6న సీతానగరం మే 7న జానకిపురం మే 8న పెద్దబీరవల్లి మే 9న నారాయణపురం మే 10న మోటమర్రి మే 11న కలకోట మే 12న రాయన్న పేట మే 13న రాపల్లి మే 14న బ్రాహ్మణ పల్లి మే 15న చిన్నబీరవెల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సర్వీసులు జరుగుతాయని బోనకల్ ఎల్ గోవిందాపురం ముష్టికుంట్ల రవినూతాల రాయన్నపేట చిన్నబీరవల్లి గ్రామాలలో మాత్రం రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారంపై బోనకల్ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని బోనకల్ మండలంలో భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులలో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# రైతు బీమా 5లక్షల రూపాయలు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గారు

జోగులాంబ గద్వాల ప్రజా ప్రతినిధి /ప్రజా గొంతుక

ఈ రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని రాయంపురం గ్రామానికి చెందిన రైతు అనారోగ్యంతో కురవ మల్లమ్మ మరణించారు వారి కుటుంబ సభ్యులైన భర్త జమ్మన్న కు ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం ను లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారిలి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా నిరుపేద కుటుంబానికి 5 లక్షలు రూపాయల చెక్కును అందజేశారు.ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు కురుమన్న, గోవిందు ,సంతోష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్

ఎండి జహంగీర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



కష్టాల కొలిమిలో కాలిన జీవితం.శ్రామిక జనచైతన్యమే తన ధ్యేయం.సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు కార్ల్ మార్క్స్ అని అన్నారు. కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా సోమవారం నాడు చౌటుప్పల మున్సిపాలిటీలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో. సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన మార్క్స్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జహంగీర్ మాట్లాడుతూ. సమ సమాజ స్థాపన కోసం. కృషి చేసిన సిద్ధాంత కర్త కార్ల్ మార్క్స్ అని అన్నారు. జర్మన్ శాస్త్రవేత్త .తత్వవేత్త. ఆర్థికవేత్త. సామాజికవేత్త. పాత్రికేయుడు. సోషలిస్టు విప్లవకారుడు కార్ల మార్క్స్ అని అన్నారు. సమాజం ఆర్థిక శాస్త్రం. మాక్సిజన్ ప్రధానంగా రాజకీయాల వంటి వాటిపై మార్క్స్ సిద్ధాంతాలను కలగలిపి మాక్సిజంగా పిలుస్తున్నారు. మార్క్సిజం ప్రధానంగా మానవ సమాజలు వర్గ పోరాటాల ద్వారా అభివృద్ధి చెందాయని అన్నారు. మార్క్స్ కార్మిక వర్గ పెట్టుబడిదారీ వ్యవస్థలను కూలదోసి సామాజిక ఆర్థిక విముక్తి తీసుకువచ్చేందుకు సంఘటితంగా విప్లవ చర్య చేపట్టాలని వాదిస్తూ క్రియాశీలంగా దాని ఆచరణ కోసం పోరాడాలి అని అన్నారు. మార్క్సిస్టు మేధావి. కార్మిక వర్గ సిద్ధాంతకర్త. కామ్రేడ్ కార్ల్ మార్క్స్ జయంతి నిర్వహించుకోవడం. అతని ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ.బూర్గు కృష్ణారెడ్డి. గోశిక కరుణాకర్.రాగిరి కిష్టయ్య. నాయకులు బొజ్జ బాలయ్య. బత్తుల దాసు. ఉస్కా గుల శ్రీను. బొడ్డు రాజు. బోయ యాదయ్య. ఎండి. ఖయ్యూం. భావనలపల్లి స్వామి. కందగట్ల ఆనంద్. కల్వకుంట్ల శివ. సప్పిడి శ్రీనివాసరెడ్డి. బత్తుల రమేష. బత్తుల జయమ్మ. పెంటయ్య. తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమ్మర్ క్యాంపు ని ప్రారంభించిన డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో కేజీబీవీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ప్రారంభోత్సవం సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఈ యొక్క అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మే 5 నుండి 20వ వరకు క్యాంపు జరుగుతుందని తెలిపారు.ఎమ్మెల్యే బుక్స్ పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ లీలా మేడం,డిస్టిక్ కోఆర్డినేటర్ .అమని, ఎంఈఓ రమా,రాజా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం పరిధిలో గల ఖమ్మంపాడు రైతు వేదికలో వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర వారి ఆధ్వర్యంలో " రైతు ముంగిట శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త అయినా రుక్మిణి దేవి మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గించుకోవడం వలన సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు, రసాయనాలు తగ్గించుకోవడం వలన నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవచ్చు, పంట మార్పిడి చేయండి తద్వారా పంటలకి వచ్చే చీడపీడల తగ్గించుకోవచ్చు, రైతులు పంట మొదలు పెట్టిన దగ్గర నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరుచుకోవాలి, అంతర్ పంటలకు వాడడం వలన కలిగే ఉపయోగాలు( పత్తిలో కంది, మిర్చిలో బంతి), వరి పంట అయిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదునుకోవడం వలన ఉపయోగాలు, మన వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి వరి, పెసర మరియు మినుము వంగడాలు గురించి వివరించారు. ఏ ఓ సాయి దీక్షిత్ మాట్లాడుతూ పచ్చిరొట్టలు వేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు మరియు వేసవిలో దుక్కి దున్నుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. అంతేకాకుండా వచ్చే వానాకాలంలో విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించడం, పత్తి విత్తనాలు మొదటి వర్షానికి కాకుండా నేల పూర్తిగా తడిచి మొలకెత్తి తేమ ఉన్నప్పుడు మాత్రమే పత్తి విత్తనాలు విత్తుకోండి మరియు కల్తీ విత్తనాలు రాకుండా ఉండడానికి లూజ్ గా అమ్మే విత్తనాలు కాకుండా ప్యాకెట్ సీడ్ మాత్రమే వాడండి అని చెప్పారు. అంతేకాకుండా నుంచి మండల పరిధిలోని అన్ని రైతు వేదికలో ఫార్మ్ రిజిస్ట్రీ (రైతు నమోదు కార్యక్రమం) మొదలుపెట్టడం జరిగింది కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు అని చెప్పారు. ఈ సమావేశంలో ఏఇవో సుష్మ మరియు ఖమ్మంపాడు రైతులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవా సదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర వాస్తవ్యులు పంటి వెంకట్రావు సావిత్రి 56వ వివాహ వార్షికోత్సవము సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.పంటి వెంకట్రావు సావిత్రమ్మ మీకు 56వ వివాహ మహోత్సవ శుభాకాంక్షలు మీరు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మీరు నిన్ను నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ మీరు మీ కుటుంబ సభ్యులు అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము వెలివెళ్ళ శ్రీధర్ ప్రోత్సాహంతో పంటి వెంకట్రావు సావిత్రి మీ 56వ పెళ్లిరోజు సంతోషంలో మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము మధిర 8328226423 9000328300

# పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశాలు విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గంలో తేదీ 6-5-2025 రోజున జరిగే పార్టీ సంస్థ గత ఎన్నికల సన్నాహక సమావేశాలను అన్ని మండల కేంద్రాల్లో కూడా విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ కోరారు ఈ యొక్క సమావేశాలు ఉదయం 10 గంటలకు నారాయణపురం,ఉదయం 11:30 గంటలకు మునుగోడు మధ్యాహ్నం 1.00 చండూరుమధ్యాహ్నం 2.30 గంటలకు నాంపల్లి ,సాయంత్రం నాలుగు గంటలకు మర్రిగూడ ల్,సాయంత్రం 6.00గంటలకు గట్టుప్పల లలో జరుపబడతాయి అని అన్నారు.కావున సమావేశమునకు పార్లమెంట్ హడాక్ కమిటీ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ కార్యదర్శులు, రాష్ట్ర పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, మండల నాయకులు గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు పార్టీ క్రియాశీలక సభ్యులు పాల్గొనగలరని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, చౌటుప్పల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక పాండు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని అకాలామృతికి మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధిర కోర్టు సీనియర్ న్యాయమూర్తి శ్రీమతి ఎన్ .ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా రాష్ట్ర న్యాయసేవా సంస్థ తరపున అనేక మంది పేద ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. అదేవిధంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీప్తి వేముల మాట్లాడుతూ ప్రియదర్శిని మానవీయ విలువలతో తీర్పులు ఇచ్చారని పేద వెనుకబడిన వర్గాలకు తన విలక్షణ తీర్పులతో న్యాయం చేశారని తెలిపారు. కార్యక్రమం లో న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు..కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. విశాఖపట్నంకు చెందిన గిరిజా ప్రియదర్శిని 1995లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. విశాఖ న్యాయస్థానంలో ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ చేశారు. 2008లో జిల్లా అడిషనల్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఫ్యామిలీ కోర్టులో మూడేళ్లు విజయనగరం మొదటి అదనపు జడ్జిగా నంద్యాలలో అదనపు జిల్లా జడ్జిగా పని చేశారు. 2017లో ఒంగోలు జిల్లా కోర్టు చీఫ్‌గా పదోన్నతి పొందారు. ఆదిలాబాద్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా పని చేసిన ఆమె ఆ తర్వాత కరీంనగర్ జిల్లా కోర్టు చిఫ్ జడ్జిగా రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత రాష్ట్ర హై కోర్టు జడ్జిగా నియమితులయ్యారు. గిరిజా ప్రియదర్శిని మృతిపట్ల న్యాయవాదులు కోర్టు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

# అంతరాష్ట్ర మోటారు సైకిళ్ళ దొంగ అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పోలీసుల వాహన తనిఖీలలో పట్టుబడిన అంతరాష్ట్ర మోటారు సైకిళ్ళ దొంగ అరెస్ట్. పోలీసులు తమదైన శైలిలో విచారించగా, దొంగిలించిన 10 మోటారు సైకిళ్ళు స్వాధీనం. తెలంగాణలో దొంగిలించినవి. ఆంధ్రాలో దొంగిలించినవి తెలంగాణాలో నంబరు ప్లేట్లు మార్చి అమ్మేందుకుప్రయత్నం. బస్టాండ్,సంతలు షాపుల వంటి రద్దీగా ఉండే జన సంచారం గల ప్రదేశాలలో నిలిపి ఉన్న వాహనాలను నకిలీ తాళాలతో తస్కరించడమే టార్గెట్. మద్యం చెడు వ్యాసనాలకు బానిసై మోటారు సైకిళ్ళ దొంగతనాలకు అలవాటు చేసుకున్నాడు. చాకచక్యంగా దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన అశ్వారావుపేట పోలీసులను అభినందించిన పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్. ఈకార్యక్రమంలోఅశ్వారావుపేట సి.ఐ నాగరాజు, ఎస్సైలు యయాతిరాజు,అఖిల,క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రరావు, కానిస్టేబుల్ వేంకటేశ్వర రావు తదితర సిబ్బంది పాల్గొన్నారు. వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన ఆటో డ్రైవరుగా పనిచేసే ముత్యాలగణేష్. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎస్సై అఖిల తన సిబ్బందితో భద్రాచలం రోడ్డులో హెచ్. పి. పెట్రోల్ బంకు సమీపంలో వాహన తనిఖీలలో బాగంగా అశ్వారావుపేటలో దొంగిలించిన మోటారు సైకిల్ తో పరారీ అవుతుండగా అరెస్టు చేసి. పోలీసులు తమదైన శైలిలో విచారించగా 10 మోటారు సైకిళ్ళు దొంగతనం చేసినట్లుగా సమాచారం ఇందులో ఆశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిదిలో 03, ధమ్మపేట పోలీస్ స్టేషన్ పరిదిలో 01 పక్క రాష్ట్రం అయిన ఆంధ్ర ప్రదేశ్ లోని తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిదిలో 06 దొంగలించాడు. గణేష్ మద్యానికి,జల్సాలకు, అలవాటుపడి వచ్చే ఆదాయం అతని అలవాట్లకు,జల్సాలకు సరిపోక పోవడంతో సుమారు గత 6 నెలల నుండి మోటారు సైకిల్ లను దొంగతనాలు చేస్తున్నాడు. అట్టి మోటారు సైకిల్ లను పోలీసు వారు స్వాదీన పరుచుకుని ముద్దాయిని రిమాండ్ తరలించారు.

# ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

స్థానిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి ఆలిండియా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్
ప్రజా గొంతుక మే 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా సమస్యల పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి,ఎంపీడీవో రేవతి,ఏఓ అరుణ్ కుమార్ లకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు పూనుకున్నాదని అన్నారు. ఉఫాది హామీ కూలీలకు వారం వారం వేతనాలు చెల్లించాలని రోజు కూలి 500 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు తో సంబంధం లేకుండా రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డివైడ్ చేశారు. సాగులో ఉన్న పోడు సాగుదారులకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసి గ్రామాలకు కరెంటు మంచినీటి సౌకర్యం ఎస్టి కుల సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..సీతారామ ప్రాజెక్ట్ కాలువ పనులు పూర్తి చేసి ముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగు భూములకు సాగునీరు అందించిన తర్వాతనే ఇతర జిల్లాలకు సాగు నీరు తరలించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీల వర్షం రాష్ట్ర ప్రజలకు కురిపించి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు పంగా నామం చూపిస్తుందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసి గ్రామాలలో కరెంటు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమాలు అయ్యేవరకు రాష్ట్ర ప్రజలు సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో భాగ్యస్వామ్యం అవ్వాలని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ..రెండు లక్షలు దాటిన రైతులకు రెండు లక్షల లోపు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు,వృద్ధాప్య వితంతు,వికలాంగులు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పోడియం వెంకటేశ్వర్లు,గౌరీ నాగేశ్వరరావు,ఊకంటి రవికుమార్,మాలోతు రావుజ,మ్మల మధు,గొగ్గల ఆదినారాయణ,మంచాల సారయ్య,గోపగాని లక్ష్మీనరసయ్య,బైరు ప్రసాద్,వర్స శ్రీరాములు,కీసర వెంకట్రారావ్,సున్నం శ్రీను,పద్దం తిరుపతమ్మ,బుగ్గ వెంకట్ నర్సమ్మ,దేవేందర్, రాఘవయ్య మరియు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పండ్ల మార్కెట్లో తనిఖీలు చేపట్టాలి. మంత్రి తుమ్మల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మామిడి సీజన్లో మామిడికాయలు త్వరగా పక్వానికి రావడానికి కార్బైడ్ వాడకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్ తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి,మార్కెట్ యార్డులలో కార్బైడ్ ను ఎవరు వాడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్బైడ్ వాడకంతో ప్రజలకు ఆరోగ్యసమస్యలు ఎదురవుతాయని మంత్రి తెలియజేశారు. మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి డిప్యూటి డైరెక్టర్ ప్రసాద్ రావు,ఫుడ్ సేఫ్టి ఆఫీసర్ శ్రీమతి రాజేశ్వరి వారి సిబ్బందితో కలిసి మార్కెటింగ్ అధికారులు జాంబాగ్,బాటసింగారం పండ్ల మార్కెట్లను సందర్శించి, తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా మోతాదుకు మించి ఎథోఫోన్ ఎథిలిన్ ప్యాకెట్లను పండ్ల పక్వం కోసం ఉపయోగిస్తున్నట్టు గుర్తించి,వాటిని సీజ్ చేసి ఐపిఎం పరిశీలనకోసం పంపించడం జరిగింది. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.



# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

ఆల్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని డిస్టిక్ లేబర్ కమిషనర్ వినీత కు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ ఏఐసి సి టియు జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరి ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ మాట్లాడుతూ.....కేంద్ర బిజెపి ప్రభుత్వము కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున మే 20న కార్మిక సంఘాల పిలుపునిచ్చాయి. 29 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్స్ గా కొత్త చట్టాలను తీసుకొచ్చి దేశంలో ఉన్న కార్మిక వర్గానికి అన్యాయం చేసి పెట్టుబడుదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను అమలు చేసే విధంగా ప్రయత్నం కొనసాగుతుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా ఈ ఎస్ ఐ పి ఎఫ్ పని భద్రత హక్కులను 8 గంటల పని దినాలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు తద్వారా కార్మిక వర్గం పెట్టుబడిదారుల కనుసందాల్లో బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం అధిక ధరలు ఆకాశాన్ని అంటుతున్న ధరలను అదుపు చేయడంలో విఫలమైందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికునికి కనీస వేతనం పెంచడంలో పూను కోవడం లేదన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈ జిల్లాలో మే 20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం సాగర్ ఎండి మహబూబ్ పాషా,ఐతం నాగేష్,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్,రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపాలి

తరిగొప్పుల మండలం 5 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి డెస్క్,

ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల శాఖ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల మండల తహసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా వలస దారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ కోరుతూ తాసిల్దారు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము. ఈవిధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండటమే కాకుండా, కొన్ని చోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉంది. ఇది స్థానిక ప్రజల భద్రతకు, సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించవచ్చు. మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతోపాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ గారికి విన్నపించుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏడెల్లి రామ్ నరసింహారెడ్డి , పబ్బోజు రాం బ్రహ్మచారి,కొన్నె రాజు , తలకొక్కుల శ్రీనివాస్ ,రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

ప్రజా గొంతుక/ హైదరాబాద్/ మే/ 5

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు చెంగలి నర్సింహారావును పరామర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెంకు చెందిన నర్సింహారావు అస్వస్థతకు గురైనట్టు తెలుసుకున్న ఎంపీ రవిచంద్ర నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డైరెక్టర్ డాక్టర్ బీరప్పకు సిఫార్సు చేశారు. బీరప్ప ఆదేశానుసారం నిపుణులైన వైద్యులు నర్సింహారావుకు మెరుగైన సేవలందించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు సోమవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, సంజీవ్ నాయక్, గిరిబాబు,ఆవుల రామారావు తదితరులతో కలిసి ఆస్పత్రికి వెళ్లి నర్సింహారావు,ఆయన భార్య నాగమణి, కూతురు నాగశైలును పరామర్శించారు, ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీ వద్దిరాజుతో కలిసి హైకోర్టు న్యాయవాది ఊసా రఘు, జర్నలిస్ట్ బాపట్ల మురళి తదితరులు నర్సింహారావును పరామర్శించారు.



# ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు దొంగతనాలు డ్రైవింగ్ యాక్సిడెంట్లు వంటి కేసులలో ప్రధాన భూమిక పోసించే 44 నిఘా నేత్రాలను ట్రైని ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి ప్రత్యేక చొరవతో పట్టణంలో ఏర్పాటు చేశారు. మధిర పట్టణ నలుమూలల నాలుగు లక్షల 50 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఐపీఎస్ రిత్విక్ సాయి దొంగతనాలు డ్రైవింగ్ యాక్సిడెంట్ కేసుల్లో కీలకంగా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. అడిషనల్ కలెక్టర్ శ్రీజ ప్రత్యేక చొరవతో మున్సిపాలిటీ నిధులు 4.30 వేల రూపాయలతో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ.కొత్త టెక్నాలజీ కలిగిన ఏ ఎన్ పి ఆర్ కెమెరాలు ఏర్పాటు పట్టణంలోని బస్టాండ్ దగ్గర ఆర్వి కాంప్లెక్స్ ట్యాంక్ బండ్ శాంతి థియేటర్ వైయస్సార్ సర్కిల్ రెడ్డి గార్డెన్ అంబేద్కర్ సెంటర్ రాయపట్నం సెంటర్ లడక్ బజార్ ఆతుకూరు క్రాస్ రోడ్ నందిగామ క్రాస్ రోడ్ శివాలయం రోడ్డు వద్ద ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.




# కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన డిస్టిక్ ఆఫీసర్ల కన్వర్జేన్స్ మీటింగ్

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఓపెన్ స్కూలింగ్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఉల్లాస్ మరియు సెల్ఫ్ ఉద్యోగులు ఒకరికొకరు కోఆర్డినేట్ చేసుకుంటూ నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ శ్రీ చందర్ డిఐఈఓ శ్రీ సలాం డిఆర్డిఓ శ్రీ సురేందర్ గారు డి పి ఎం శ్రీ సుధాకర్. శ్రీ శ్రీధర్ రెడ్డి పిడి మెప్మా మొదలగు వారు పాల్గొనడం జరిగింది




# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన అద్దంకి రవికుమార్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు అన్నా వదిన మోహన్ రావు స్వాతి దంపతుల కుమార్తె అక్షయ కుమారుడు అభిషేక్ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ఏర్రుపాలెం గ్రామంలో హాజరై చిరంజీవులను ఆశీర్వదించిన ఎరుపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావుమధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు న%శీ%ద్రు జనార్ధన్ నంద్రు బాబు దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు నంద్రు ప్రవీణ్ గుడేటి చంద్రమౌళి మహేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మే 15న పోచంపల్లిని సందర్శించనున్న మిస్ వరల్డ్ 2025 పోటీదారులు.

తెలంగాణ చేనేత ఆభరణం ప్రపంచ వేదికపై మెరుస్తుంది.
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్





ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ - 2025 గ్రూప్ -2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్ పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది.తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో "ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం"గా గుర్తించింది, ఇది చేతిపనులు, సంస్కృతి మరియు వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టై-అండ్-డై ప్రక్రియను అనుభవిస్తారు, నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు మరియు హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత మరియు సామాజిక-సాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది.మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ యొక్క గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ మరియు సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుంది.ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉంటు%శీ% ది. - చేనేత వారసత్వాన్ని , మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుంది.



# రాజీవ్ యువ వికాస పథకం పేదలకు అందని ద్రాక్ష!

తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

రాజీవ్ యువ వికాస పథకాన్ని సిబిల్ స్కోరు ఆధారంగా అమలు చేయడం వలన అసలు లబ్ధి పొందాల్సిన పేద ప్రజలకు ఇది అందని ద్రాక్షగా మారుతుందన్న ఆవేదనను తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ....."ఇప్పటికే బ్యాంకు బాధితులుగా మారిన ఎంతో మంది పేద కుటుంబాలు గతంలో తీసుకున్న లోన్లు,వాటికి సంబంధించిన చెల్లింపులు కట్టని కారణంగా వారి సిబిల్ స్కోర్ దెబ్బ తినడం జరిగింది.ఇప్పుడు అదే సిబిల్ స్కోర్‌ను రాజీవ్ యువ వికాస పథకానికి అర్హతగా మారుస్తే,దాదాపు 40 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉంది"అన్నారు.ప్రస్తుతం 16.25 లక్షల మంది పథకానికి దరఖాస్తు చేసిన నేపథ్యంలో,ఇంత పెద్ద సంఖ్యలో పేదలు ఈ అవకాశాన్ని కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.పథకం కింద నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయబడతాయి కాబట్టి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బ్యాంకు అధికారులతో చర్చించి,సిబిల్ స్కోరు వంటి అడ్డంకులను తొలగించాల్సిన అవసరం ఉంది అని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ప్రజావాణి దరఖాస్తు లను పరిష్కారం చేయాలి. జిల్లా కలెక్టర్.అధికారులకు ఆదేశాలు.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (96) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద అమ్మాయి పెళ్లి కి అండగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..
కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.

కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద రాజమణి బాలయ్య కుమార్తె లావణ్య కు వివాహం ఉన్నందున నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో వారికి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త స్వప్న దంపతులు పుస్తే మట్టెలు,చీర గాజులు అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్తా 53 వ జన్మదినం సందర్భంగా పుస్తె మట్టలను అందజేయడం జరిగిందని,వేలాది మంది పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తే మట్టెలు చీర,గాజులను అందజేయడం మానవతా దృక్పథానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహా అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.



# కాంగ్రెస్ వల్లే దేశ వ్యాప్త కులగణనకు కేంద్ర నిర్ణయం

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

కాంగ్రెస్ పార్టీ కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన,జనగణన చేస్తామని నిర్ణయం తీసుకుందని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ అన్నారు.సోమవారం వరంగల్ తూర్పు 41వ డివిజన్ లో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కలకోట్ల యాకూబ్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర చేసి ఈ దేశంలో 70ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఇంకా నిరుపేదలు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడి ఉండడానికి కారణం తెలుసుకొని దేశంలో కులగణన చేస్తానని మాట ఇచ్చి,ఆ మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణనను చేసి,సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ ఆలోచనతోనే దేశ వ్యాప్తంగా కుల గణన అంశం చర్చకు వస్తుందని,దీని కోసం ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,కేంద్ర ప్రభుత్వానికి,ప్రత్యేకంగా రాహుల్ గాంధీకి కలకోట్ల యాకూబ్ ధన్యవాదాలు తెలిపారు.





# సబితమ్మ జన్మదినోత్సవం సందర్భంగా లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జన్నాయిగూడలో ఉన్న ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, పండితులు సబితమ్మకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో, సబితమ్మ కి అభిమానులు గజమాలతో ఘన సత్కారం చేశారు. భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని వేడుకకు ప్రత్యేకతను చేకూర్చారు.



# రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సి.సువర్ణ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన సంరక్షణాధికారి(అదనపు బాధ్యతలు)గా డాక్టర్ సీ సువర్ణ గారు నియామకమై,బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈరోజు జూబ్లీహిల్స్ లోని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 1991ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన సువర్ణ ఉమ్మడి ఏపీతో పాటు తెలంగాణలో వివిధ హెూదాల్లో పని చేసి అదనపు పీసీసీఎఫ్ గా బాధ్యతలు స్వీకరించిన సువర్ణకి,అటవీ,పర్యావరణ శాఖ తరఫున మంత్రి కొండా సురేఖ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అడవుల సంరక్షణకు ప్రాధాన్యత సంబంధించిన అంశాలపై కీలకంగా దృష్టి సారించి ముందుకు వెళ్ళాలని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు.



# అన్నదాత లకు అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మల్కాపురం గ్రామంలో అన్నదాత అవగాహన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చులను తగ్గించండి అని అన్నారు అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలి,నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలి,అదేవిధంగా రసీదులను భద్రపరుచుకోవాలని తెలిపారు కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి అని అన్నారు సాగునీటిని ఆదాచెయాలి భావితరాలకు అందించండి పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి అన్నారు. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడాలని రైతులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి,తహసిల్దార్ హరికృష్ణ,మండల వ్యవసాయ అధికారి నాగరాజు, డైరెక్టర్లు ఎండి గౌస్ ఖాన్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ బొయ వెంకట్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# జైబాపు జైభీమ్ జైసవింధాన్

అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం రావాలి: కేఎల్ఆర్.భీమ్ రావ్ కలలను సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారు.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




సికింద్రాబాద్ బిఎన్ఆర్ గార్డెన్ లో జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ జిల్లా పరిశీలకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టత, బూత్ స్థాయిలో క్యాడర్, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో జరిగిన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని పాదయాత్ర చేశారు కేఎల్ఆర్. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ, రాజ్యాంగ రచన ద్వారా అట్టడుగు వర్గాలను జాగృతం చేసిన భీమ్ రావ్ అంబేద్కర్ ను భవిష్యత్ తరాలకు తెలియకుండా బీజేపీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత చేసి దేశానికి తెలంగాణను ఆదర్శంగా సీఎం రేవంత్ రెడ్డి నిలిపారని లక్ష్మారెడ్డి కొనియాడారు. ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రేషన్ కార్డులు, రూ.500 గ్యాస్ సిలెండర్, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సహా ఇందిరమ్మ ఇళ్లపై ఎక్కువ ప్రచారం చేయాలని కిచ్చెన్న సూచించారు. కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ ను సికింద్రాబాద్ జిల్లాలో తిరుగులేని శక్తిగా మార్చాలని నాయకులు, కార్యకర్తలకు కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో మరో పరిశీలకులు సిద్దేశ్వర్ సహా జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు.

జోగులాంబ గద్వాల ప్రతినిధి/ప్రజా గొంతుక



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ గారు తెలిపారు. సోమవారం ప్రజావాణి పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని, బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు పిర్యాదులలో చీటింగ్ కు సంబంధించి -02 భూ వివాదాలకు సంబంధించి -01గడ్డివాము కు నిప్పు అంటుకోవడం పై అనుమానాలు ఉన్నాయని -01ఇతర అంశాలకు సంబంధించి - 04 వచ్చాయని తెలిపారు.

# ప్రజల పైన కూడా కేసులు వేయాలి

ప్రజా గొంతుక న్యూస్ స్పెషల్ డెస్క్



స్టెతస్కోప్ లు బీపీ ఆపరేటర్లు మరియు తర్మమీటర్స్ నేబలైజర్స్ ఇవన్నీ కూడా ఇప్పుడు ప్రజల వద్ద ఇండ్లలోనే ఉంటున్నాయి వీళ్ళ అందరి పైన కేసులు వేయండి ప్రజలే వాళ్లకు అవసరమైన మెడిసిన్స్ నేరుగా మెడికల్ వెళ్లి ఇంజక్షన్ గాని టాబ్లెట్స్ గాని సిరప్స్ గాని కొనుక్కుంటున్నారు వీళ్లపైన కేసులు వెయ్యండి ఐ ఎమ్ ఏ డాక్టర్లు పెద్దపెద్ద హాస్పిటల్ లో పెట్టి పిఆర్వోలను నియమించుకొని ఆర్ఎంపీ పి ఎం పి ల దగ్గరికి పంపించి మీకు పర్సంటేజ్ ఇస్తామని మభ్యపెడుతున్న ఐ ఎమ్ ఏ డాక్టర్లపై కేసులు వేయండి ఐఎంఏ డాక్టర్లు పెద్దపెద్ద హాస్పిటల్ పెట్టినవారు ఎవరికి పడితే వాళ్లకి కమిషన్లు ఇస్తూ అనగా అంబులెన్స్ వారికి ఆటోల వారికి ఊర్లలో పెద్ద పెద్ద నాయకులకు స్కూల్లలో యజమాన్యాలకి పలుకుబడి ఉన్న నాయకులకు అస్తవ్యస్తంగా కమిషన్లు ఇస్తామని చెబుతూ పేషంట్లను తన హాస్పిటల్ కి రావడానికి కోసం దిగజారిన ఈ డాక్టర్లపై ఈ హాస్పిటల్ యజమాన్యాలపై ఆశా వర్కర్లపై కేసులు వేయండి ఈ వ్యవస్థను చిందరవందంగా విలువలను కోల్పోతూ తయారు చేస్తున్న ఇలాంటి ఐఎంఏ డాక్టర్లపై యజమానులపై కేసులు వేయండి ఆర కొర వైద్యం చేస్తూ ప్రజల ఇండ్లలో ఇంటి సభ్యుడిగా పేరు తెచ్చుకుంటూ వాళ్లతో కలిసి ఉంటూ మంచి చెడులో దగ్గర ఉంటూ ఆపదలో తనకు తెలిసిన కొంచెం వైద్యాన్ని అందిస్తూ ముందుకు వెళుతున్న ఈ ఆర్ఎంపి పి.ఎం.పి వ్యవస్థలపై మీకెందుకు ఇంత చిన్నచూపు ఇంత ఘోరమైనటువంటి ఆలోచన విధానాలు తిమింగలాలను పక్కనపెట్టి ఆరోగ్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న వారిని పక్కన పెట్టి ఆర్ఎంపి పి.ఎం.పి లపై ఎందుకు ఇంత కక్ష సాధింపు ప్రజల దగ్గరికి రండి ప్రజలతో మాట్లాడండి ఆర్ఎంపి పి ఏం పిల ద్వారా ఈ ఊరిలో ఎంతమంది చనిపోయారు ఎంతమంది అనారోగ్య పాలయ్యారు అనేది ఎంక్వయిరీ రీ చేయండి ప్రజలు చెప్పిన మాట పరిగణలోకి తీసుకుందాం పేపర్ వాళ్లు కూడా ఆర్ఎంపీలు కమిషన్లు తీసుకుంటున్నారు అని పదేపదే రాస్తున్నారు అయ్యా విలేకరులారా మేము ఇస్తాం అని పిర్వోలను పెట్టుకున్న హాస్పిటల్ ల పై మీరు ఎందుకు వార్తలు రాయట్లేదు అక్కడనే ఆపేస్తే పి ఆర్ ఓ లు ఆర్.ఎం.పి పి.ఎం.పి ల దగ్గరికి ఎందుకు వస్తారు వాళ్ల మీద వార్తలు రాయకుండా మా మీద ఈ కక్ష సాధింపు చర్యలు ఏంటి ఒక్కసారి ఆలోచించండి పత్రిక విలేకరులారా మా వ్యవస్థ పై ఇంత ఘోరమైనటువంటి పరిస్థితులు కక్ష సాధింపు చర్యలు ఎన్నడూ లేనివిధంగా చేస్తున్నారు అని ఆవేదనతో ఒక నిరుపేద ఆర్.ఎం.పి పి.ఎం.పి సోదరుడు

# ప్రభుత్వ బాల బాలికలు ఉపాధ్యాయులను సన్మానించిన తెలంగాణ సంపత్

ఉప్పల్ నియోజకవర్గం 5 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి



పదవతరగతి పరీక్షలో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను సన్మానించిన పూపదవతరగతి పరీక్షలో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థి తెలంగాణ సంపత్ .....

మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

1) బి లి.లిఅక్షయ-540లి
2)ఎస్.సౌమ్య-493
3) బి. ప్రవీణ్ - 485
4)ఎం.పూజిత -482
5)చ.ఆన్ సాయి -481

విద్యార్థులను అభినందించి శాలువులతో ఉపాధ్యాయులను కూడా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ సంపత్ మాట్లాడుతూ చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని విద్యార్థులకు చదువు పరంగా పాఠశాల కనీస అవసరాల గురించి గానీ, ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంజి రెడ్డి, సునీల్ నాయక్ ,నవీన్ యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుర్వ విద్యార్థి తెలంగాణ సంపత్ .....మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

1) బి లి.లిఅక్షయ-540లి
2)ఎస్.సౌమ్య-493
3) బి. ప్రవీణ్ - 485
4)ఎం.పూజిత -482
5)చ.ఆన్ సాయి -481

విద్యార్థులను అభినందించి శాలువులతో ఉపాధ్యాయులను కూడా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ సంపత్ మాట్లాడుతూ చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని విద్యార్థులకు చదువు పరంగా పాఠశాల కనీస అవసరాల గురించి గానీ, ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంజి రెడ్డి, సునీల్ నాయక్ ,నవీన్ యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని కట్టుగూడెం పాత పెంకు ఫ్యాక్టరీలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నారు.పక్కా సమాచారంతో పేకాట ఆడుతున్న విషయం తెలుసుకొని దాడి చేయగా ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని ఒకరు పరారీలో ఉన్నట్టు తెలిపారు.పేకాట స్థావరం పై దాడిలో రూ.46 వేలు నగదు,8సెల్ ఫోన్లు,ఒక కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.9మంది పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెప్పారు. పేకాట ఆడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సందర్భంగా సీఐ బత్తుల సత్యనారాయణ అన్నారు.ఈ దాడిలో ఇల్లెందు పోలీస్ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.







# పటాన్చెరు సాగి చెరువులో హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న చెట్లపొదల తొలగింపు

## ఈ కార్యక్రమంలో పాల్గొన్న గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మే 05

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న చెట్ల పొదల తొలగింపు పనులను పరిశీలించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ఏడు కోట్ల రూపాయలతో సాకి చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నమని తెలిపారు అతి త్వరలో గుర్రపు డెక్క తొలగింపునకు నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు

# బోనాలు ఆధ్యాత్మిక సంబరాలు సంస్కృతి సంప్రదాయాలకు మన పల్లెలు పట్టుగొమ్మలు కట్టమైసమ్మ దయతో ప్రజలంతా బాగుండాలి నీలం మధుముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ మే 05



బోనాలు ఆధ్యాత్మిక సంబరాలని పేద ధనిక తేడా లేకుండా ఐక్యమత్యంతో పల్లెల్లో ఉత్సవాలు నిర్వహించుకోవడంసంతోషకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ ఈదులనాగులపల్లి కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలకు హాజరై అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సంధర్బంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారుఅనంతరం నీలం మధు మాట్లాడుతూ మన తెలంగాణ పల్లెల్లో గ్రామదేవతలు సంస్కృతి సంప్రదాయలకు పట్టుగొమ్మలని పెద్దల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మిక ఉత్సవాలైన బోనాలుజాతరలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక సంబరాలలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగాఉత్సవాలను జరుపుకుంటారన్నారు అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు మాజీ సర్పంచ్ లింగం మాజీ ఉప సర్పంచ్ విఠల్ అమర్ యాదగిరి మల్లేష్ సుదర్శన్ సురేష్ లక్ష్మణ్ భాస్కర్ మధుసూదన్ జాతర నిర్వాహకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



# పట్టపగలే ఉపాధీ హామీ పథకం కింద నాటిన చెట్లను - ప్రోక్లై న్ తో నరికి వేసిన టోపీ వెంకటన్న

జిల్లా ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని - దాసరిపల్లి గ్రామస్తులు డిమాండ్
ప్రజా గొంతుక (మల్దకల్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకం క్రింద దాసరపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటించారు.చెట్లు ఇదే గ్రామానికి చెందిన మొద్దుల వ్యాపారి టోపీ వెంకటన్న సోమవారం ఉదయం 10 గంటల సమయంలో అధికారులకు తెలియకుండగా దౌర్జన్యంగా ప్రోక్లైన్ తో పట్టపగలే చెట్లను నరికి వేయడం పట్ల గ్రామస్తులు మండిపడ్డారు.ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చెట్లను నరికి వేసిన టోపీ వెంకటన్న పై చర్య తీసుకొని ప్రోక్లైన్ ను స్వాధీనపరచుకోవాలని దాసరపల్లి గ్రామస్తులు మీడియా ద్వారా డిమాండ్ చేశారు.

# భూ భారతి చట్టం అమలులో ఇటిక్యాల మండలాన్ని జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక

రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు.. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.
జోగులాంబ గద్వాల ప్రతినిధి/ప్రజా గొంతుక



సోమవారం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా 28 జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫీజు ఉంటుందని,ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప, ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ అజార్ మొహినుద్దీన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# లేమామిడి జంగం శేఖరయ్య మృతి బాధాకరం బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్

కేశంపేట, మే 5 (ప్రజా గొంతుక)



కేశంపేట మండలం లేమామిడి గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు జంగం శేఖరయ్య అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత విషాదకరం అని బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన శేఖరయ్యవారి నివాసానికి వెళ్లి, పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, “శేఖరయ్య సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, గ్రామ ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నిస్వార్థ సేవాకర్త. ఆయన మాటల్లో నమ్మకం, చేతల్లో చైతన్యం ఉండేది. చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య దాకా గ్రామస్థులు ముందుగా అడుగు వేసే వ్యక్తి ఆయనే. ఆయన మృతి విన్న వెంటనే మనసు తీవ్రంగా కలచిపోయింది. గ్రామానికి తీరని లోటు ఇది. ఆయన్ని గుర్తుచేసుకునే ప్రతీ వేళ మనసు నొప్పేలా ఉంటుంది” అన్నారు.రవీందర్ యాదవ్‌తో పాటు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, నాయకులు జమాల్ ఖాన్, మన్మధ రెడ్డి, వెంకటయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు రైతులను సందర్శన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



తోర్లపాడు ఇరిగేషన్ లిఫ్ట్ రిపేర్లకు నో ప%శీ%డ్స్.లింక్ రోడ్లను మరమ్మతులు చేసి తారు రోడ్లు గా నిర్మించాలి.జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.సీపీఎం డివిజన్ నాయకులు రైతు సంఘం మధిర మండల అధ్యక్షుడు పాపినేని రామ నరసయ్యమధిర మండల పరిధిలో గల తొర్లపాడు సాయిపురం గ్రామలలో సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్యర్యంలో ఉపాధి హామీ కూలీలను మరియు రైతాంగాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు రైతు సంఘం మండల అధ్యక్షులు రామ నరసయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీల హాజరులో అవకతవకలు జరుగుతున్నాయని పని ప్రదేశంలో ఉన్న ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారని వారానికి ఆరు రోజులు పని చేసిన మూడు రోజులే హాజరు వేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆవేదన చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని పేదలకు 12000 రూపాయలు ఇచ్చే పథకాన్ని నీరుగర్చడం కోసం హాజరు శాతాన్ని తగ్గిస్తున్నారని దీనివల్ల మేము పనిచేసిన పని కూడా మాకు కూలి చెలించట లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తగా జాబ్ కార్డు అడిగిన మంజూరు చేయట్లేదని అన్నారు.పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని పనిముట్లు ఇవ్వాలన్నారు.తోర్లపాడు రెవెన్యూ కట్లేరు పక్కన కోట్లలది రూపాయలతో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతలు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారింది. ఈ లిఫ్ట్ మరమ్మత్తులు చేసి వాడుకులోకొస్తే తొర్లపాడు నుంచి దెందుకూరు వరకు ఈ నీరు అందుతుందని రెండువేల ఎకరాకు సాగునీరు అందుతుందని మరమ్మతుల చేయక నిరుపయోగ ంగా మారిందని దీని పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ స్పందించి ఈ లిఫ్ట్ ని మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.తోర్లపాడు గ్రామం ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి కట్లేరు వరకుతొర్లపాడు ట్రాన్స్ఫారం వద్ద నుంచి బొమ్మలగడ్డ వరకు లింక్ రోడ్లను మరమ్మతులు చేసి తారు రోడ్డు నిర్మించాలనిడిమాండ్ చేశారు. ఈ ప్రాత ప్రజలు నిత్యం ఈ రోడ్ల మీదగా వ్యవసాయ భూములకు పంటలు పండించుటకు ఎరువుకట్లు పొలాల్లో పనికి రైతులు, కూలీలు, పశుగ్రాసం కోసం పశువులు ఈ రోడ్ల పై నిత్యం ప్రయాణించాల్సిన అవసరం ఉంది కానీ చిన్న చినుకు పడితే బురదతో ఇత్తడిగా మారుతుందని రోడ్లు సక్రమంగా లేక కంప చెట్లు అల్లకపోయి పక్కనున్న గ్రామాలకు రవాణా సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కావున ప్రభుత్వం ఉన్నత అధికారులు వెంటనే స్పందించికంపాదలను తొలగించి ఈ లింక్ రోడ్లను మరమ్మత్తులు చేసి, తారు రోడ్లుగా నిర్మించాల్సన్నారు. గ్రామం చుట్టూ ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని పట్టించుకునే నాధుడే లేరని గ్రామ ప్రజల ఆవేదన చెందుతున్నారని వెంటనే ప్రభుత్వం,సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజలను ఐక్యం చేసి భవిష్యత్ లో ఆందోళన పోరాటాలు రూపొందిస్తామని హెచ్చరించారు. క్రమంలో మధిర డివిజన్ కమిటీ సభ్యులు మద్దాల ప్రభాకర్ వుట్లా శంకర్రావు శాఖ కార్యదర్శి మద్దాల యెబు శిరం శ్రీను మహేందర్ సుధా కొండయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
మంగళవారం 06 మే 2025

# కేంద్ర మంత్రికి ఘన స్వాగతం


శాలువ కప్పి సన్మానించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్
జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేసిన నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు
శంషాబాద్, మే 5 (ప్రజా గొంతుక ప్రతినిధి):



తెలంగాణ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి చెందిన పలు జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర రహదారుల మంత్రివర్యులు నితిన్ గడ్కరీకి శంషాబాద్‌లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ తదితరులు మంత్రివర్యులను ఉభయ హస్తాలతో స్వాగతించి శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ మాట్లాడుతూ, "శంషాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా ఫ్లైఓవర్‌లు, రహదారుల నిర్మాణం వేగంగా కొనసాగడంలో కేంద్ర మంత్రిత్వశాఖ పాత్ర అపారమని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయం. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నితిన్ గడ్కరీ,నిరంతరం సహకరించినందుకు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను," అని అన్నారు.రాష్ట్రాభివృద్ధికి దోహదపడే ఇలాంటి పథకాల ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో మొదటి అవకాశం నిరుపేదలకు కల్పించాలి.

జిల్లా కలెక్టర్కు విన్నవించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జోగులాంబ గద్వాల ప్రతినిధి/ప్రజా గొంతుక




ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని ఇండ్లు లేని వారికి కాకుండా ఇండ్లున్న వారికే లబ్ధిదారులు లిస్టులో వస్తున్నారని ముఖ్యంగా రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు తాము తమ అనుచరులకు ఇప్పించుకుంటున్నారని. చాలా గ్రామాలలో నిరుపేదలు అసలు ఇల్లే లేదు వారు గుడిసెలలో ఉన్నవారు తమ పేరులో లిస్టులో రాలేదని గగ్గోలు పడుతున్నారు వారి గురించి. ఇటు అధికారులు కానీ అటు నాయకులు గాని ఆలోచించకుండా. తమ అనుచరులకి ఇల్లు ఇప్పించుకోవడానికి తమ రాజకీయ పలుకుబడితో అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని. జిల్లా కలెక్టర్ గారు. మరియు ఉన్నత అధికారులు చొరవ తీసుకొని నిజమైన పేదలను గుర్తించి మొదటి ప్రాధాన్యతగా వారికి అవకాశం కల్పించాలని. బిఆర్ఎస్ పార్టీ కోరుతున్నది. సమగ్రమైన విచారణ జరిపి లబ్ధిదారుల ఎంపిక చేయాలని. ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో. జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట రాములు గారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రెహమాన్ . గాజుల కృష్ణరెడ్డి. టవర్ మక్బూల్. రఫీ మార్లబీడు మహేశ్వర్ రెడ్డి.. మున్నూరు వీరారెడ్డి. తాయిరెడ్డి. రాయల్ పవన్. ఎల్ రాజు తదితరులు. వినతి పత్రం సమర్పించారు.

# వేసవిలో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మిషన్

## భగీరథ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

జోగులాంబ గద్వాల ప్రతినిధి/ప్రజా గొంతుక



సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో త్రాగు నీటి అంశంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలవకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే నెల రోజులు చాలా కీలకమని అధికారులు అంతా అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అవసరమైన బల్క్ వాటర్ సప్లై,ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు,చేతి పంపులు,ప్రైవేట్ బోర్ వెల్స్,ట్యాంకర్లు తదితర అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు.నీటి డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా మరమ్మత్తులు అవసరమైతే, డి.యం.ఎఫ్.టీ నిధులతో పనులను చేపట్టాలన్నారు.గ్రామంలో ఎక్కడైనా నీటి కొరత కనిపించిన వెంటనే ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని డిపిఓకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. వేసవికాలంలో ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా మిషన్ భగీరథ అధికారులు,డిపిఓ,ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేసి త్రాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకట్ రమణ,ఈ.ఈ (గ్రిడ్) పరమేశ్వరి,ఈ.ఈ (ఇంట్రా) శ్రీధర్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

# కవి, రచయిత, డాక్టర్ పోతుగంటి వీరాచారికి

ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ఆహ్వానం ప్రజా గొంతుక న్యూస్,(మే5) సూర్యాపేట:



ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు ఐఎస్ ఓ పొందిన అంతర్జాతీయ సాహిత్య,సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ– శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల మే 10,11,శని, ఆదివారాలలో ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా,ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి, గోపాల స్వామి కళ్యాణ మండపం సెంట్రల్ హాలు నందు అంతర్జాతీయ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, ప్రభుత్వ ఉగాది కళారత్న అవార్డు గ్రహీత,గుర్రం జాషువా అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి , జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారధి ఆధ్వర్యంలో నాన్ స్టాప్ గా రెండు రోజులపాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలుకు–శ్రీ శ్రీ కళా వేదిక సాహిత్య పటాభిషేక మహోత్సవాలకు సూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, డా. పోతుగంటి వీరాచారికి అంతర్జాతీయ కమిటీ సభ్యులు ఆహ్వానం పత్రిక అందించి ప్రపంచ తెలుగుసాహితీ సంబరాలలో పాల్గొని కవిత గానం చేయవలసిందిగా కోరినట్లు ఆయన తెలిపారు. పోతుగంటి వీరాచారి వృత్తి రీత్యా వడ్రంగి పని చేస్తూ గత ఆరు సంవత్సరాలుగా సాహితీ రంగంలో విశేష కృషి చేస్తూ,శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ తెలుగు భాష వికాసానికి తమ వంతు నిర్విరామ కృషితో తమ సాహిత్య ప్రతిభను ప్రదర్శిస్తూ పలు జాతీయ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ, ఇంతటి ప్రతిష్టాత్మక ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో పాల్గొనే అద్భుత అవకాశం కల్పించిన సంస్థ సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కి, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్.
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్య కాలాలలోనే ఉండి కొనుగోలు చేయకపోవడం అకాల వర్షాలకు తడిసి నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని, మిల్లర్లు రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. వైరా మండలం రెబ్బవరం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. గోకినే పల్లి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ఎంతో పెట్టుబడి పెట్టి తమ ధాన్యాన్ని అమ్ముకోవటానికి మిల్లర్ల దగ్గరకు వస్తే జిల్లా సివిల్ సప్లై అధికారులు కొనటం లేదని, ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రాత్రి పగల్లో కాపలా కాయాల్సి వస్తుందని ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన డిమాండ్ చేశారు. రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పైన ప్రజల పైన అధికంగా నిత్యవసర ధరలు పెంచి భారాలకు గురిచేస్తున్నారని, రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరి గ్యారెంటీ ల వలన అమలుకు నోచుకోవటం లేదని ప్రజలు ఇండ్లు మంజూరు గాక దేవర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మధ్య దళారీలు ఆయుర్వే కార్లు అర్హులకు ఇండ్లు సాంక్షన్ కాకుండా చూస్తున్నారని దళారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మహారాష్ట్ర, ఒరిస్సా ఛత్తీస్గఢ్ గుజరాత్, రాష్ట్రాల నుండి వచ్చి నాయి బ్రాహ్మణుల వృత్తిని దెబ్బతీస్తూ కార్పొరేట్ స్థాయిలో సవరాల షాపులు పెట్టి నాయి బ్రాహ్మలకు పని లేకుండా చేస్తున్నారని ఖమ్మం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇతర రాష్ట్రా ల వారిని నివా రించాలని స్థానికంగా ఉన్నటువంటి నాయి బ్రాహ్మణులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ రాజకీయ తరగతులలో పెట్టుబడిదారీ విధానము వ్యవసాయ రంగంలో క్లాసులో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం అచ్చయ్య, ఫాసిజం క్లాసును పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అశోక్ భారతదేశంలో కులం మతం క్లాసును పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు సివై పుల్లయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు, బోధించారు. ఈ రాజకీయ తరగతులలో వైరా పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు, డివిజన్ నాయకులు పాశం అప్పారావు, బండారు భద్రయ్య,బి ప్రతాప్ ఆకుల వెంకన్న,యలదండి సుభద్ర,వరికూ టి మరియమ్మ, సాగి అప్పారావు, రమణ తులిషమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి


ప్రజా గొంతుక ఎలిగేడు



నూతన భూభారతి సదస్సు సందర్భంగా ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపు సిబ్బంది భూభారతి సమస్యల కోసం వచ్చిన ప్రజలను పట్టించుకోకుండా వారి ఫోన్లు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. ఈ వేసవికాలంలో రైతులకు ప్రజలకు ఆరోగ్యాన్ని కాపాడవలసిన వైద్య ఆరోగ్య అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం వలన భూభారతి సదస్సుకు వచ్చిన రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ భూభారతి సదస్సును పరిశీలించిన కూడా వైద్య ఆరోగ్య సిబ్బందికి ఎలాంటి శ్రద్ధ చూడకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా వైద్య ఆరోగ్య సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని ఎలిగేడు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు...

# ముప్పిరితోట కార్యదర్శికి సమయపాలన ఉందా...

ప్రజా గొంతుక ఎలిగేడు





ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అధికారి సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏదైనా సమస్య కోసం గ్రామపంచాయతీకి ప్రజలు వచ్చినా కార్యదర్శి విధులో లేకపోవడం మధ్యాహ్నం అయ్యేసరికి తలుపులు వేసి ఉండడం ఆఫీసులో ఉండకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గత కొన్ని రోజుల నుంచి ఆఫీస్ కి వెళ్ళిన ప్రతి ఒక్కరికి కార్యదర్శి అందుబాటులో ఉండకపోవడం వలన ముప్పిరితోట గ్రామ ప్రజలు వెనూగు తిరిగి వెళ్లాల్సిన దుస్థితి ఉంది. ముప్పిరీతోట కార్యదర్శి ఫోన్ చేయగా ఎంపీడీవో ఎంపీ ఓ కు చెప్తూనే నేను విధుల నుంచి సమయం కాకముందే వెళు _న్నానని కార్యదర్శి తెలిపారు. ఇప్పటికైనా మండలాధికారులు కార్యదర్శి సమయపాలనపై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.పై విషయమై ఎంపీ ఓ వివరణ కోరగా ముప్పిరితోట కార్యదర్శి సమయానికి ఉండడం లేదా అని మాకు తెలియపరచడం లేదని ఎంపీ ఓ తెలిపారు.

# చెట్టును ఢీకొన్న టాటా ఏస్ వాహనం..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక

ధరూర్ మండలం అల్లపాడు పరిధిలోని ఉన్న తాయమ్మ మెట్ట దగ్గర ప్యాసింజర్ టాటా ఏసీ బోల్తా పడింది. ఈ ఆటో గద్వాల నుంచి రాయచూరుకు వెళ్లే మార్గంలో అదుపుతప్పి చెట్టుని ఢీకొంది. ఆటోలో సుమారుగా 20 మంది వరకూ ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



# ఘనంగా కారల్ మార్క్స్ జయంతి

ప్రపంచ మానవులందరూ విద్వేష తార తమ్య భేదాలు లేకుండా సమానంగా ఉండాలనే మార్క్స్ ఆలోచన చాలా గొప్పది –సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక




కార్ల్ మార్క్స్ 207 వ జయంతి సందర్భంగా సోమవారం నాడు గద్వాలలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ ప్రభాకర్ మాట్లాడుతూ కారల్ మార్క్స్ జర్మన్ శాస్త్రవేత్త, తత్వవేత్త, ఆర్థిక వేత్త మరియు సోషలిస్టు విప్లవకారుడు అని, ఈయన మే 5, 1818 సంవత్సరంలో ట్రయల్ లోని చిన్న కుటుంబంలో జన్మించాడని,ఆ తర్వాత రాజకీయ తత్వశాస్త్రం చదువుకున్నాడని.యుక్త వయసులో మార్క్స్ ఏ దేశపు పౌరసత్వం లేని సమయంలో లండన్ లో జీవితం గడిపాడు. అలాగే లండన్ లోని మరో జర్మన్ తత్వవేత్త అయిన ఫ్రెడరిక్ ఎంగెల్స్ తో కలిసి అనేక పుస్తకాలు ప్రచురించాడని,అందులో కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ముఖ్యమైనదని అన్నారు.ప్రపంచ లో సమాజంలో ఈయన సిద్ధాంతాలను మార్క్సిజం గా పిలుస్తారని,మార్క్సిజం ప్రధానంగా వర్గ పోరాటాల ద్వారా అభివృద్ధి చెందిందని,పెట్టుబడిదారి వ్యవస్థ లో ఇది పాలక వర్గానికి,శ్రామిక వర్గానికి మధ్య ఘర్షణగా పరిణమిస్తుందన్నాడు.ఈ పెట్టుబడిదారి వ్యవస్థ లో బూర్జువాల చేతిలో సామాన్య ప్రజలు శ్రమ దోపిడీకి గురవుతారని,అందువలన పెట్టుబడిదారి వ్యవస్థ నాశన కావాలని కార్ల్ మార్క్స్ దాస్ క్యాపిటల్ అనే గ్రంథం రచించాడని అన్నారు. అలాగే సమాజంలోని మనుషులందరికి సమాన హక్కులు కావాలని, మనుషులంతా ఒకటేనని విశ్వమానవ ఐక్యత సమానత్వం అనే ఆకాంక్షలు చాలా గొప్పవనీ కారల్ మార్క్స్ ని వారు కొనియాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థ నాశనం కావాలని, పెద మధ్య తరగతి శ్రమజీవుల రాజ్యం రావాలని సోసిలిస్టు ప్రపంచం ఏర్పడినప్పుడే అసమానతలు పోతాయని విశ్వసించారని ఈయన చేసిన కృషి ఫలితంగా సామాన్య ప్రజలు వారి యొక్క శ్రమ దోపిడికి గురి కాకుండా అనేక వర్గ పోరాటాల ఫలితంగా పెట్టుబడిదారు వ్యవస్థను నాశనం చేశారు. కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలు, ఆశయాల అనుగుణంగా శ్రమ జీవులు,పేదలు, అట్టడుగు వర్గాలాంత కృషి చేయాలని పేర్కొన్నారు .నేడు అసమానతలు దోపిడీలు పెచ్చు మిరిపోయాయని కారల్ మార్క్స్ సిద్ధాంతంతో వాటిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు .కారల్ మార్క్స్ మార్చి 14, 1883 సంవత్సరంలో మరణించడం జరిగింది. అయినా ప్రపంచలో మానవాళి మనుగడకు కమ్యునిజమే ప్రత్యామ్నాయం అని తెలిపారు.కమ్యునిజం దోపిడీని అవినీతిని దౌర్జన్యాన్ని, వివక్షని, అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మన పార్టీ టీజీ రాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శినారాయణ, కార్మిక నాయకుడు వెంకట్రామిరెడ్డి , మస్తాన్, హమాలీ సంఘం నాయకుడు శ్యాలి మియా, ప్రకాష్,దీక్షిత్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది .

# చౌటుప్పల్ మున్సిపల్ సర్వీస్ రోడ్డులో అక్రమ నిర్మాణాలను ఆపేయాలి

బిజెపి డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ రూరల్ శాఖ మరియు మున్సిపల్ శాఖ అధ్యక్షులు కైరం కొండ అశోక్,కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో సర్వీసు రోడ్లు నేటికీ పూర్తి కాకపోవడం ఆ నిర్మాణాలు జరగాల్సిన చోట సర్వీస్ రోడ్లు అనేక అక్రమ నిర్మాణాలు అయినటువంటి సమాధుల మీద కోట బురుజులను తొలగించాలని భారతియ జనతా పార్టీ డిమాండ్ చేసింది. అదేవిధంగా గతంలో ఈద్గా కు కేటాయించిన స్థలాన్ని రెండు ఎకరాలు నేషనల్ హైవే అథారిటీ వారు ఆ స్థలాన్ని వెనక్కి తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది ఈ యొక్క అక్రమ నిర్మాణాలకు అధికారులు పర్మిషన్ ఇచ్చారా,ఏ విధమైన పర్మిషన్ ఇచ్చారు ఎలా ఇచ్చారు.ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కొరారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణపు ర్యాంపు కొలతలు మార్చినట్టు తెలిసింది.ఈ అక్రమ నిర్మాణం వలన అనేకసార్లు అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.దీనికి సంబంధించిన అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలి ప్రజల యొక్క ప్రాణాలను కాపాడాలని, లక్కారం నుండి చౌటుప్పల్ బస్టాండ్ కు వెళ్లే సర్వీస్ రోడ్డు ప్రజలకు అందుబాటులోకి తేవాలని బిజెపి డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్,రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల లక్ష్మం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేశం యాదవ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, రిక్కల సుధాకర్ రెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్ మునగాల తిరుపతిరెడ్డి బాతరాజు సత్యం ఉడుగు వెంకటేశం గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్ దిండు భాస్కర్ గౌడ్ కట్ట కృష్ణ బుడ్డ సురేష్ తడక సురేఖ నూనె మాధవి, ఉడుగు విజయలక్ష్మి, రేవెల్లి స్వప్న, పప్పు వంశీ, ఐలయ్య యాదవ్,సాగ చంద్రశేఖర్ రెడ్డి కడారి ఐలయ్య వనం ధనంజయ కాయితి ముత్యాలు ఫకీరు శ్రీనివాస్ రెడ్డి సృజన్ పబ్బు శేఖర్ పబ్బు కుమార్ పగిళ్ళ లింగారెడ్డి ఊదరి రంగయ్య కంచర్ల వెంకట్ రెడ్డి శ్రీధర్ పాలెం అశోక్ బడుగు ధనంజయ కొండల్ నాగరాజు శేఖర్ శివప్రసాద్ రాము శివప్రసాద్ అమరేందర్ రెడ్డి గట్టు మొగులయ్య భాను ప్రకాష్ శ్రీశైలం రమాశంకర్ గౌతమ్ అంజిరెడ్డి శ్రీశైలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు

ప్రజా గొంతుక/మల్యాల

మల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ లెక్కింపు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీకాంత రావు ఆధ్వర్యంలో శనివారం రోజున శ్రీ లలిత సేవా ట్రస్ట్ చే (12) హుండీలు లెక్కించగా 39 రోజులుకు 1,07,67,134.00/- రూపాయల వచ్చినట్లు .హుండీలో వచ్చిన మిశ్రమ వెండి, బంగారం తిరిగి బ్యాగులో వేసి హుండీ లో భద్రపరచారు.విదేశీ నోట్లు 134 కనుక గా సమర్పించిన భక్తులు హుండీ లెక్కింపు పర్యవేక్షణ అదికారిగా యం. రాజమౌళి హాజరు అయ్యారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు ,ఆలయ పరిశీలకులు సునీల్ కుమార్, చంద్రశేఖర్, హరిహరానాథ్ , ఆలయ సిబ్బంది రాములు, అశోక్, శ్రీనివాస్ ,ఏ ఎస్ ఐ ,మహిళ కానిస్టేబుల్, హెూంగార్డులు ,బ్యాంకు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తానీలను తక్షణమే దేశ బహిష్కరణ చేయాలి

బిజెపి డిమాండ్.... ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్






భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయలను బహిష్కరించేందుకు తక్షణ చర్య కోసం ఎమ్మార్వో ఎస్ఐ లకు వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్లోని పహల్ గ్రామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్నారు ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది ఐఎస్ఐ పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మరియు అక్కడ సైన్యం ఆదేశాల మేరకు జరిగిందని సమాచారం హేయమైన చర్యతో దేశ ప్రజలలో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుంది అంతేకాదు ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారతకు మద్దతుగా నిలుస్తున్నాయి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపైన్నడు లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారు ఈ చర్యల ద్వారా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థను లేదా దేశాల్ని ఆయన స్పష్టం చేశారు ఈ సంకల్పాన్ని నిర్వహించేందుకు గౌరవ ప్రధానమంత్రి భారత రక్షణ దళాలకు స్వేచ్ఛనిచ్చారు భారత రక్షణ దళాల ప్రతిష్టాత్మక కృషి మీ చర్యను విజయవంతంగా సాధించడంలో కీలకంగా ఉంటుందని విశ్వసిస్తున్నాం దేశవ్యాప్తంగా 140 కోట్ల మంది భారతీయులు ఈ విషయంలో గౌరవనీయ ప్రధానమంత్రి మరియు రక్షణ దళాలతో ఉన్నారు వివిధ జిల్లాల్లో మరియు మండలాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులు రోహింగ్యాలు చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయులందరినీ గుర్తించాలని ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలను ఆలస్యం చేయకుండా చేయాలి అవసరమైన విధంగా వెంటనే చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరుతూ బోనకల్ మండల తాసిల్దారు మరియు సబ్ ఇన్స్పెక్టర్ గారికి వినత పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బిజెపి అధ్యక్షురాలు తాళ్లూరు మౌనిక సురేష్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి యువమోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరుశురాం, సీనియర్ నాయకులు బోయినపల్లి గోపాల్ కిషన్ మోర్చా మండల నాయకులు దొంతెబోయిన సురేష్ మండల నాయకులు తాళ్లూరు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి కనిపించడంతో భయాందోళనలో ప్రజలు

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం పరిధిలో అన్ని గ్రామాలలో సోమవారం సాయంత్రం 6.54 నిమిషాలకు స్వల్పంగా భారీ శబ్దంతో భూమి కనిపించడం జరిగింది దీనికి ప్రజలు ఆందోళనకు గురై ఇండ్ల నుండి బయటకు పరుగులు తీశారు భూకంపం తో పాటు ఏదో శబ్దం కూడా వినపడినట్టు తెలిపిన స్థానికులు . భూకంప తీవ్రత ఎంత ఉంది అనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది .

# భూమి కనిపించడంతో బయటకి పరుగులు పెట్టిన ప్రజలు

ప్రజాగొంతుక/మల్యాల

మల్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సోమవారం సాయంత్రం 6.55 నిమిషాలకు స్వల్పంగా భారీ శబ్దంతో భూమి కనిపించడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురై ఇళ్ల నుండి బయటకు పరుగులు పెట్టారు.భూకంపంతో పాటు భారీ శబ్దం వినపడినట్టు చర్చించుకుంటున్న ప్రజలు భూకంపం గల కారణాలు తెలియాల్సి ఉంది .

# కేంద్రం నిర్ణయం రాహుల్ గాంధీ విజయం

ప్రజా గొంతుక న్యూస్,(మే5) సూర్యాపేట జిల్లా ప్రతినిధి:



దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కులగనణ చేపడతామని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించడం రాహుల్ గాంధీ విజయమేనని పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. దేశంలో చేపట్టే కులగణన లో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కులగనణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచరణనే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ కులగణన చేపడతామని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన జోడోయాత్ర ద్వారా యావత్ జాతికి దాని ప్రాముఖ్యతను తెలియపరచాడన్నారు. తమ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగనణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాహుల్ గాంధీ ఎత్తుకున్న కులగణన అంశం ప్రజల్లోకి వెళ్ళటంతో కేంద్రం దిగి వచ్చి ప్రకటన చేసిందని అన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో కులగణన వ్యతిరేకంగా మాట్లాడిన ప్రధాని దేశ వ్యాప్తంగా కులగణను చేస్తామని ప్రకటించడం రాహుల్ గాంధీ విజయమేనని పునరుద్ఘాటించారు. దేశ వ్యాప్తంగా చేపట్టే కులగనణ ద్వారా రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, పరంగా అవకాశాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.: దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కులగనణ చేపడతామని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించడం రాహుల్ గాంధీ విజయమేనని పిసిసి ఓబీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. దేశంలో చేపట్టే కులగణన లో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కులగనణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచరణనే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ కులగణన చేపడతామని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన జోడోయాత్ర ద్వారా యావత్ జాతికి దాని ప్రాముఖ్యతను తెలియపరచాడన్నారు. తమ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగనణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాహుల్ గాంధీ ఎత్తుకున్న కులగణన అంశం ప్రజల్లోకి వెళ్ళటంతో కేంద్రం దిగి వచ్చి ప్రకటన చేసిందని అన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో కులగణన వ్యతిరేకంగా మాట్లాడిన ప్రధాని దేశ వ్యాప్తంగా కులగణను చేస్తామని ప్రకటించడం రాహుల్ గాంధీ విజయమేనని పునరుద్ఘాటించారు. దేశ వ్యాప్తంగా చేపట్టే కులగనణ ద్వారా రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, పరంగా అవకాశాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీఎం శ్రీ ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక



పదవ తరగతి లో 500 మార్కుల పైనా సాధించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ఈరోజు గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించడం జరిగింది. 2024-25 విద్యా సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 555 సాధించి జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి శివశంకర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు శాలువా కప్పి పూల బొకేతో సన్మానించి స్వీట్స్ తినిపించారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... 1000 కి పైగా విధ్యార్థులు ఉన్న జిల్లాలోని నాలుగు పెద్ద పాఠశాలల్లో... ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఉత్తీర్ణత శాతం (88%) ఎక్కువ కావటం గర్వకారణం.500 కి పైగా మార్కులు సాధించిన ఎక్కువ మంది విధ్యార్థులు 13 మంది ఈ పాఠశాలల్లో ఉండడం అభినందనీయం. ఈ విద్యార్థులు గద్వాల జిల్లా తో పాటు తల్లిదండ్రులకు మరియు ఉధ్యాయులకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని ఇలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకట నరసయ్య గారు, పాఠశాల ఉపాద్యాయులు బి. విష్ణు సార్, యువతి, నవరన్న, టీ సి నరసింహులు, సునీత బాయి, శివప్రీయ, మహేందర్,ప్రశాంత్ మరియు మహేష్, మధు పాల్గొనడం జరిగింది.

# జడ్చర్ల బైపాస్ రోడ్డుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

2. నితిన్ గడ్కరీకి వినతిపత్రం, సానుకూల స్పందన
3. జడ్చర్ల అభివృద్ధికి కీలక అడుగు %-% బైపాస్ రోడ్డుకు పచ్చజెండా
4. అనిరుధ్ రెడ్డి, డీకే అరుణ వినతి ఫలితం
5. జడ్చర్ల ట్రాఫిక్‌కు విముక్తి %-% కేంద్ర మంత్రి హామీ
1. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎంపీ డీకే అరుణతో కలిసి గడ్కరీకి వినతిపత్రం
2. %చీ౯-44, చీ౯%-167ను అనుసంధానించే ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం
3. పరిశ్రమలు, విద్యా సంస్థల అభివృద్ధికి బైపాస్ రోడ్ కీలకం
4. జడ్చర్ల ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు
5. బైపాస్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ %-% గడ్కరీ

జడ్చర్ల, మే 5 (ప్రజా గొంతుక): జడ్చర్ల పట్టణ అభివృద్ధికి బలమైన పునాది వేస్తూ బైపాస్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. సోమవారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి కలుసుకుని, జడ్చర్ల బైపాస్ రోడ్డుపై వినతిపత్రాన్ని సమర్పించారు. అనిరుధ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, జడ్చర్ల-హైదరాబాద్ జాతీయ రహదారి నెంబర్ 44ను, జడ్చర్ల-కల్వకుర్తి జాతీయ రహదారి నెంబర్ 167తో అనుసంధానించేలా 4 కిలోమీటర్ల పొడవున బైపాస్ రోడ్డును నిర్మించాలని కేంద్ర మంత్రిని కోరారు. జడ్చర్ల పట్టణంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనను అందించామని తెలిపారు.పరిశ్రమలకు, విద్యా సంస్థలకు లాభంజడ్చర్ల పరిధిలో అరబిందో ఫార్మా, విరిచో పెట్రో కెమికల్స్, హెటిరో, హిందూస్థాన్ యూనిలీవర్ వంటి ప్రముఖ పరిశ్రమలు ఉండటంతో ఈ బైపాస్ రోడ్డుతో రవాణా సౌలభ్యం పెరుగుతుందని చెప్పారు. అలాగే నర్సీ మాంజీ యూనివర్సిటీ, ఉడ్‌ల్యాండ్, శ్లోకా వంటి అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు ఉన్న ఈ ప్రాంతం "ఎడ్యుకేషన్ హబ్"గా అభివృద్ధి చెందుతోందని, విద్యార్థుల రాకపోకలకు ఈ రహదారి మేలుగా ఉపయోగపడుతుందని వివరించారు.క్షేత్రయాత్రికులకు సులభ మార్గం జడ్చర్ల ప్రధాన రహదారిలో అలంపూర్ జోగులాంబ శక్తి పీఠం, మంత్రాలయం, గంగాపురం లక్ష్మీ చెన్నకేశవాలయాల వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఈ బైపాస్ రోడ్ ప్రధాన మార్గంగా మారనుంది.కేంద్ర మంత్రి సానుకూల స్పందనఈ ప్రతిపాదనపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని, త్వరితగతిన ప్రణాళికలు సిద్ధం చేసి బైపాస్ రోడ్డును నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల అభివృద్ధిలో ఇది ఒక మైలురాయి అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# పాకిస్తాన్ పౌరులను గుర్తించాలని వినతిపత్రం

ప్రజా గొంతుక/మల్యాల




బిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ఆర్ఐ రాణి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిలి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరణ తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22 నాడు కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలిగొన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాం. ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా కలిగించింది. ఐ ఎస్ ఐ పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మరియు అక్కడ సైన్యం ఆదేశాలు మేరికే ఈ క్రూరమైన దాడికి ప్రణాళిక బద్ధంగా జరిగిందని సమాచారం. ఈ హేమమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుంది అంతేకాదు ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయి. అన్నారులి బిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూజిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని మీకు అభ్యర్థిస్తున్నాం ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలు ఆలస్యం చేయకుండా జాబితా చేయాలని అవసరమైన విధంగా. వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ఇది చాలా సున్నితమైన అంశం. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా. స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలు తీసుకుంటుందని మేము విశ్వసిస్తున్నాం. ఇది ప్రజలు నమ్మకాన్ని పెంచుతుంది మరియు భద్రత సమస్యలను ముందే గుర్తించే సమర్థంగా పరిష్కరించడంలో సహాయపడుతుందని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్. నేరెళ్ల శ్రవణ్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నులుగొండ సురేష్. కిల్లెటి రమేష్. కటకంలత. పిల్లి రాజశేఖర్. బొడిగె సురేష్. చక్రం గౌడ్. నడిపి మల్లేశం. గుగ్గిల గంగారం. సామ మైపాల్. కొను శ్రీనివాస్. శ్రీధర్ గౌడ్. పొనుగంటి గౌతం. జనగం రాములు. డబ్బు గోవర్ధన్. రమేష్. హరీష్. నాగరాజ్. నీలం రవి. హర్షవర్ధన్. మౌనిక్. సంఘ శంకర్. నల్ల జీవన్. వృత్తి కిషన్. సొనాకుల శ్రీనివాస్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



# గురుకుల పాఠశాల విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే గారు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల గురుకుల పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 574 సాధించిన విద్యార్థి గట్టు మండలం పరిధిలోని చాగదోణ గ్రామానికి చెందిన చరణ్ తండ్రి మార్క్ ను లిఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఇలాగే భవిష్యత్తులో మంచిగా చదువుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలి మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు, మీ గ్రామానికి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు నాగేశ్వర్ రెడ్డి, తిమ్మప్ప, శంకరప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి 65వ సంగారెడ్డి జిల్లాలో నిర్మించిన బీహెచ్ఈఎల్ ప్లైఓవర్ ప్రారంభోత్సవం

కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడకారి చేతులమీదుగా ఈరోజు జాతికి అంకితం చేయడం జరిగింది ప్రజా గొంతుక న్యూస్ మే 05

జాతీయ రహదారి-65వ సంగారెడ్డి జిల్లా లో నిర్మించిన బీహెచ్ఈఎల్ ప్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గాడకారి చేతులమీదేగా ఈరోజు జాతికీ అంకితం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో రాష్ట్ర రథసారథి కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ఎం ఎల్ సి అంజిరెడ్డి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు మరియు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్పొరేటర్లు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# డైరెక్టర్ కార్యాలయ ముట్టడికి దివ్యాంగుల దండయాత్ర

మే 13న భారీ ఆందోళన %-% 35 డిమాండ్లతో ఎన్.టి.ఆర్.డి బరిలోకి
43 లక్షల వికలాంగులకు న్యాయం కోరుతూ ఉద్యమానికి శ్రీకారం ప్రజా గొంతుక.షాద్‌నగర్:



రాష్ట్రంలోని దివ్యాంగుల న్యాయ హక్కుల సాధన కోసం జాతీయ వికలాంగుల హక్కుల ఫోరం (ఎన్పిఆర్డి భారీ ఆందోళనకు సిద్ధమైంది. మే 13న హైదరాబాద్‌లోని వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కమాండ్ ఇచ్చింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు అశాన్నగారి భుజంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జేర్కోని రాజు ఆధ్వర్యంలో జోరుగా మద్దతు సమీకరిస్తున్నారు.పెన్షన్ పొందని లక్షలాది మంది!రాష్ట్రంలో 43 లక్షల మంది దివ్యాంగులు ఉన్నా, వాటిలో కేవలం 4.90 లక్షల మందికే పెన్షన్ అందుతోందన్న వాస్తవాన్ని నేతలు బయటపెట్టారు. 2016 ఆర్ పి డబ్ల్యు డి చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ వంటి చట్టాలు నామమాత్రంగా మిగిలిపోయాయని ఆరోపించారు. దివ్యాంగ మహిళలపై దాడులు, విద్యా అవకాశాల లోపం, ప్రభుత్వ నౌకరుల్లో రిజర్వేషన్ల అమలు లేకపోవడం వంటి అన్యాయాలను గుర్తు చేశారు.సూపర్ డైట్‌కు వినతి పత్రం,ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి సందర్భంగా సూపర్ డైట్‌కి వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వీరి ప్రధాన డిమాండ్లు ఇవేప్రతి వికలాంగునికి రూ.6,000 పెన్షన్,తీవ్ర వైకల్యం ఉన్న వారికి రూ.25,000 ప్రత్యేక అలవెన్స్ఆరోగ్య బీమా కల్పించాలి,ప్రత్యేక కమిషన్ ఏర్పాటు,ఉద్యోగాల్లో 5% రిజర్వేషన్ అమలుడ్వాక్రా తరహాలో గ్రూపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టిసి దేవాదాయ శాఖ షాపుల్లో 5% కోటా,ప్రత్యేక రక్షణ చట్టం, విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్లు,రాష్ట్ర, జిల్లా స్థాయిలో కోఆర్డినేషన్ కమిటీల ఏర్పాటుఆశ్రయ హోంలు, భవిత కేంద్రాల ఏర్పాటు,ఈ ఆందోళనకు జైస్వరాజ్ పార్టీ, స్థానిక ప్రజా ప్రతినిధులు మద్దతు, ప్రకటించారు. మార్ల ఆంజనేయులు, నెహ్రూ, కోహెడ సునీత, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 05 (ప్రజాగొంతుక) :



చందానగర్ నుండి అశోక్ నగర్ వరకు 172.5 కోట్ల అంచనావ్యయంతో 1.65 కిలోమీటర్ల మేర పొడవు, 6 లైన్ల బ్రిడ్జి, 6 లైన్ల సర్వీస్ రోడ్డు తో కూడిన నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ ను బిహెచ్ఈఎల్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ని సోమవారం కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ కేంద్ర బొగ్గు గనుల సహాయ శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులుకిషన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజానర్సింహ , కొండా సురేఖ, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జి రవికుమార్ యాదవ్, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, గంగాధర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఫ్లైఓవర్ ప్రారంభించిన అనంతరం ఫ్లైఓవర్ పైనుంచి చందానగర్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని రోడ్డు మార్గంలో ఇక్రిశాట్‌కి వెళ్లి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి, దేవేందర్‌యాదవ్, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, ఐల్లేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ భూమిపై అక్రమ కబ్జా ఆరోపణలు..!

-అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లతాకు ప్రజావాణిలో ఫిర్యాదు-

-జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్..

ప్రజా గొంతుక /మల్యాల




జగిత్యాల జిల్లా మల్యాల మండలం, కొండగట్టు గ్రామంలోని ప్రసిద్ధ ఆంజనేయ స్వామి ఆలయ భూమిపై అక్రమ కబ్జాలకు సంబంధించిన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సులభ్ కాంప్లెక్స్ సమీపంలోని సర్వే నంబర్ 380/బీ భూమిపై కొందరు అనధికారికంగా స్వంత హక్కులు కలవని చెబుతూ వినియోగిస్తున్నారని సమాచారం. ఈ భూమి ఆలయ పరిధిలోకి చెందిందని, భక్తుల సదుపాయాల కోసం అభివృద్ధి పనులకు వినియోగించాలనే ఉద్దేశంతో ఉంది అని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో, జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లతాకు వినతిపత్రం అందజేశారు. ఆలయ హక్కులను కాపాడేందుకు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ కబ్జాలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ఆలయ భూమిని రక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, ప్రచార కమిటీ కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ గుగ్గిళ్ళ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి అరవింద్, ఉపాధ్యక్షులు భోగ రామ్, రూరల్ ప్రధాన కార్యదర్శి మ్యాన మధు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో చనిపోయిన పశువులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

పిడుగుపాటుతో మృతి చెందిన పశువులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జిన్నగట్ట గ్రామంలో ఆదివారం ఉదయం భారీ వర్షం పడుతుండగా భారీ ఉరుములు మెరుపులతో పిడుగులు పడడంతో అపకా రామారావు అనే వ్యక్తికి చెందిన మూడు పశువులు మృత్యువాత పడ్డాయి. ఈ సంఘటనతో అపకారామారావు కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులను సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య కోరారు. ఇదిలా ఉండగా సోమవారం పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ లిఖిత ఆధ్వర్యంలో మృతి చెందిన పశువులకు సోమవారం పోస్టుమార్టం చేసి, పంచనామా నిర్వహించారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ నుంచి అందాల్సిన సహాయం ఏమైనా ఉంటే నష్టపోయిన కుటుంబాలకు తప్పకుండా అందజేస్తామని డాక్టర్ లిఖిత ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువుల హాస్పిటల్ సిబ్బంది సంబంధిత యాజమాని అపక రామారావు, అపక రంగయ్య, రామకృష్ణ, బోజ్జి, కుర్సం రాజు, నారాయణ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య ఆశయాన్ని కొనసాగిద్దాం.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 5 కొండమల్లేపల్లి.




డాక్టర్ పద్మశ్రీ దారిపెల్లి రామయ్య( వనజీవి రామయ్య) ఆశయాలు కొనసాగిద్దామని డాక్టర్ వీరభోగ వసంత రాయలు, కుమ్మర శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ రాము అన్నారు. వాస్విక్ ఫౌండేషన్ తెలంగాణ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో వనజీవి రామయ్య కృతజ్ఞత (సంస్మరణ)సభను హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ప్రసాద్ లాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడుతూ వనజీవి రామయ్య తన 50 సంవత్సరాల జీవితాన్ని మొక్కలు నాటడం కోసమే త్యాగం చేశాడని సూచించారు. కోటిన్నర మొక్కలు నాటిన అపర భగీరథుడని కొనియాడారు .తనకున్న మూడు ఎకరాల భూమిని కూడా అమ్మి మొక్కలు నాటడానికే ఉపయోగించాడు అంటే ఆయనకు ప్రకృతిపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ఆయన సేవలు గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుని ఇవ్వడం ఆయనకు గౌరవ ప్రదమని అన్నారు. ఆయనకు ఉన్న మొక్కలు నాటే ఆశయాన్ని మేము కూడా కొనసాగిస్తామని వారన్నారు .వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా సూచించారు. మానవ మనుగడకు ప్రకృతి పచ్చదనం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటి కాపాడాలని ఈ సందర్భంగా సూచించారు .వనజీవి రామయ్య భౌతికంగా లేకపోయినా ఆయన మొక్కల రూపంలో మన మధ్యనే ఉన్నాడని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.




# అడుగడుగున జననీరాజనం సబితమ్మ జన్మదినోత్సవ వేడుకలకు అశేష ప్రజాభారం

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహేశ్వరం ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం అంతటా పండుగ వాతావరణం నెలకొంది. జనహృదయనేతగా గుర్తింపు పొందిన సబితమ్మకు అడుగడుగున అభిమానుల నుంచి ఉత్సాహభరిత స్వాగతం లభించింది. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలోని మచ్చ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పేద వేద పండితుల ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో సబితమ్మ గారు సామ యాది రెడ్డి గార్డెన్‌కు బయలుదేరగా, మార్గమంతా అభిమానులు పూల వర్షాలతో జననీరాజనం పలికారు. రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమం అశేష ప్రజాసాన్నిధ్యంతో కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి గారు, “నా జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజలు మాసంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు, గుళ్లలో ప్రత్యేక పూజలు, సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసిన శుభాకాంక్షలు%ఖశ్రీశ్రీ% ఇవన్నీ నాకు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. నా జీవితాంతం మీరు చూపిన ప్రేమకు రుణపడి ఉంటాను,” అంటూ ఉద్వేగభరితంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల యువకిశోరం కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తరలివచ్చిన జనం కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేసి, వారికి ఆతిథ్యం అందించడంలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించారు.

# రైతన్న బాధపడకు నేనున్నా...

## పేద రైతుకు ఆర్థిక సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆవు చనిపోయి బాధలో ఉన్న రైతును పరామర్శించి, అండగా సామాజికవేత్త కోడూరు శివకుమార్ గౌడ్ నిలిచారు. బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన కూరాం వెంకటయ్య రైతు యొక్క ఆవును పిచ్చి కుక్కలు కలిసి చంపాయి అన్న విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే స్పందించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి ఆర్థిక సాయం గా 5000 ఐదువేల రూపాయలు అందించిన కోడూరు శివకుమార్ గౌడ్.ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోపురపు సిద్ధారెడ్డి యాట రామచంద్రయ్య ప్రభాకర్ కురాం బాలయ్య పట్నంశెట్టి భద్రయ్య తేలు కిష్టయ్య యాట మహేందర్ యాట శ్రీనివాస్ చెక్క కనకయ్య తదితరులు పాల్గొన్నారు



# ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి: జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 05 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి కాలనీ, బస్తీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ విద్యావాణి పాఠశాలలో చేపటాల్సిన నాలా పనులను ఇంజనీరింగ్, హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి, ఇరిగేషన్ శాఖ ఏఈలు, అనిల్ కుమార్ తో కలిసి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి కాలనీ, బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



జనగామ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీపరిశీలకులు ,ఎమ్మెల్సీ అద్దంకిదయాకర్,నిమర్యాదపూర్వకంగా కలిసిన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం